VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H 203.

విశాలాంధ్ర

702673

సంపుటి 17, సంచిక 263] విజయవాడ 3—1—1968 బుధవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోను ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
నెలకు	రు. 3-75	...	రు. 4-25

గుణము పొడుపు
అక్షలాడులు సుప్రయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉప్పు
సంజీవ్ గూడు పండ్రపొడి
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆల్ మంత్రా నరముల బలవర్ధకటానిక్
బులోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
ఒంగోలు మేకతైలము
మా స్టాకిస్టులుగా నుండుటకు మీకిష్టమేనా?

సంక్షోభంలో పడ్డ డాలర్ విలువ 'రక్షణ'కు అమెరికా అవస్థ

విదేశాలకు అమెరికా పెట్టుబడుల ఎగుమతిపైన, విదేశీ యాత్రపై మీద ఆంక్షలు విధింపు

విదేశీ సహాయంలో కోత పెడుతూ జాన్సన్ నిర్ణయం

వాషింగ్టన్, జనవరి 2

పశ్చిమ యూరప్ దేశాల్లో, దక్షిణాఫ్రికాకు అమెరికన్ ప్రయివేటు పెట్టుబడిదారు ఇకముందు పెట్టుబడులు తరలించకుండా వుండాలని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఈరోజు కోరారు. పెట్టుబడుల తరలింపును ఆరికడుతూ త్వరలో చట్టం చేస్తామని అన్నారు.

డాలర్ తీవ్రతరమవుతున్న పరిస్థితిని గురవుతున్నదృష్ట్యా పశ్చిమదేశాల్లోనుండి అమెరికన్ పెట్టుబడి గోళంవాటి మిగతాదేశాలకు మార్పుకు తగ్గించాలని అన్నారు.

ఏయన్నాం యుద్ధవ్యయం మూలంగా సంక్షోభంలోనున్న డాలర్ విలువను కాపాడుకోవటానికి, నానాటికి హరించుకుపోతున్న అమెరికా విదేశీద్రవ్యమార్గం నిల్వలను రక్షించుకోవటానికి జాన్సన్ త్వరగా తీసుకున్నారు.

విదేశాలకు అమెరికా పెట్టుబడుల తరలింపుపై ఆంక్షలవల్ల బ్రిటన్ కేవలం, ఆస్ట్రేలియాల విషయంలో కొన్నిమినహాయింపులు యివ్వబడతాయి. 1965-66 లో ఈ మూడు దేశాలు వెళ్ళిన పెట్టుబడులో 65 శాతం మేరకు ఇకముందు సంవత్సరాలలో కూడా తరలించడానికి వీలుంటుంది.

విదేశాలకు యిచ్చే ఋణాలలో కోత పెట్టడంతోపాటు, రక్షణవ్యయంలో కూడ కోత పెట్టటం జరుగుతోందని జాన్సన్ స్పష్టంచేశారు.

విదేశాలకు అమెరికా ఎగుమతులను పెంచడానికి గట్టి తర్కమే తీసుకోబడతాయని జాన్సన్ ప్రకటించారు.

విదేశాల్లో వాలంటరీ కార్యక్రమాలలో కోత పెట్టబడుతుంది.

యూరప్ దేశాలకు అమెరికా ఎగుమతుల అభివృద్ధికి మార్గాలు అన్వేషించేందుకు ఒక మంత్రిని జాన్సన్ యూరప్ పంపుతున్నారు.

ఈ తర్కం లక్ష్యంలేనిదిగా ఈ ఏడాదిలో అమెరికా 300 కోట్ల డాలరు విదేశీ ద్రవ్యం పొదుపు అవుతుందని జాన్సన్ చెప్పారు.

ఈ కార్యక్రమంవల్ల విదేశాల్లోను స్వదేశంలోనూ డాలర్ పై విశ్వాసం పెరుగుతుందని అన్నారు.

విదేశాలలోని అమెరికా సంస్థలు, పరిశ్రమలు సంపాయించిన లాభాలను వెంటనే స్వదేశానికి తరలించేటట్లు వీలుగా కొన్ని పన్నులు వేసే విషయం ఆలోచించబడుతుందని అధ్యక్షుడు అన్నారు.

విదేశాలకు పెట్టుబడుల తరలింపుపై ఆంక్షలు పెట్టడంవల్ల 100 కోట్ల డాలర్లు పొదుపు అవుతుంది.

విదేశాలకు అమెరికా పౌరులు వెళ్ళకుండా తమకున్న సిద్ధాంతాలతోపాటు విదేశీ యాత్రికుల్ని అమెరికాకు ఆకర్షించేందుకు చర్యలు తీసికుంటాయి.

యూరప్‌లో అమెరికా సైనిక వ్యయాన్ని తగ్గించే విషయం పరిశీలిస్తారు.

రొస్తావ్ జపాన్ పయనం

అమెరికా విదేశీ ద్రవ్యభారం పరిస్థితిని మెరుగుపరుచుటకు జాన్సన్ విడిచిన ఆంక్షలనుగురించి వివరించడానికి విదేశాలకు ఉపమంత్రి యూజీన్ రోస్తావ్ నేడు జపాన్ రాజధాని టోకియోకు బయలుదేరారు.

రెండు రోజులు టోక్యోలోవున్న తర్వాత ఆయన అదే పనిమీద ఆస్ట్రేలియా వెళ్తారు.

జపాన్ ఎగుమతులలో నూటికి 30 శాతం అమెరికాకు వెళ్తాయి.

బ్రిటిష్ వాణిజ్యవర్గాల దిగ్భ్రమ

జాన్సన్ విధించిన ఆర్థిక ఆంక్షలవల్ల బ్రిటన్‌కు గట్టిదెబ్బ తగులుతుందని లండన్ వాణిజ్యవర్గాలు భయపడుతున్నాయి. జాన్సన్ ఆంక్షల వార్త లండన్ వర్గాలను దిగ్భ్రమకలించింది.

ట్రావెల్ ఏజెంట్లు, హోటల్ వర్తకులు పౌండ్ విలువ తగ్గింపు వలితంగా ఈ ఏడాది తమ ఆదాయాలు పెరుగుతాయని పెట్టుకున్న ఆశలు అడియాసలయాయని ఫైనాన్షియల్ టైమ్స్ వ్రాసింది.

అమెరికా యాత్రికులు సత్వరమే గోళం విడిచి వెళ్ళగలరన్న ఆంక్ష బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమయిన దెబ్బ తీస్తుందని ఒక ఎయిర్‌లైన్స్ ఏజంటు అన్నాడు. 1966 లో అమెరికా యాత్రికులు బ్రిటన్‌లో 12 కోట్ల డాలరు ఖర్చుపెట్టారు.

పన్ వ్యతిరేక ఆర్థిక వ్యవస్థలూ సంపదనుబట్టి జాన్సన్ నిర్ణయంపై వ్యాఖ్యానిస్తాయి అని వ్రాశారు.

"బ్రిటన్‌లో చాలా ప్రముఖ కంపెనీలు, సంస్థలు అమెరికనవే. వీటిలో ఫోర్డ్స్, జాన్సన్, ఎస్సో, గిబీ వగైరాలున్నాయి. ఈ కంపెనీలు అర్థంచే అర్థంలో స్వదేశానికి తరలించాలనేదే జాన్సన్ లక్ష్యం. దీనివల్ల బ్రిటన్‌లో పారిశ్రామికీకరణ విస్తరణకుటీర విఘాతం కలుగుతుంది

ఆరే పాలకేంద్రంలో బేకరీలు

కేంద్ర ఆహారమంత్రిచే ప్రారంభం

బొంబాయి, జనవరి 2

బొంబాయికి 25 మైళ్ళ దూరంలో వున్న ఆరేపాలకేంద్రంలో ప్రయోగ రంగంలో బలవర్ధకమైన రొట్టె తయారీకి ఆటోమేటిక్ గొలుసు బేకరీలను నెలకొల్పుతున్నారు. దాంట్లో ఒక బేకరీలో రొట్టె ఉత్పత్తి నేడే ప్రారంభమయింది.

కొలంబో ప్రణాళిక కింద రు. 80 లక్షల వ్యయంతో పారంభింపబడిన భారత-ఆస్ట్రేలియా ప్రాజెక్టుకి కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రాం ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకం పరిధిలో క్రమేణా దేశంలో సౌష్టికాహార లోపానికి స్వస్తి చెప్పబడుతుందని అన్నారు.

బేకరీల్లకు విడిమిన్లుచేర్చి ఉత్పత్తి చెయ్యబడే రొట్టె ప్రజలకు లభిస్తుందని, ప్రజల ఆహారాన్ని ప్రమాణీకరించడానికి యీ ప్రాజెక్టు వినియోగపడుతుందనీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ ఆశ్చర్యకర వహస్తూ చెప్పారు.

ఇస్కాన్ మహాసభల ఆహ్వాన సంఘం ఫోను నెం. 1514 గుంటూరులో

గుంటూరు, జనవరి 2

జనవరి 28, 29, 30 తేదీలలో గుంటూరులో జరుగనున్న భారత సోవియట్ సాంస్కృతిక సంఘం జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం కార్యాలయం ఫోను నెం. 1514 అని తెలియజేశారు.

'పంచాయతీరాజ్ నుండి విద్యాశాఖకు విద్యను బదిలీ చెయ్యాలి'

ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ జనార్దనరావు విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 1

పంచాయతీరాజ్ సంస్థలనుండి విద్యను ఉపసంహరించి, విద్యాశాఖకు దఖలుపరచాలని అఖిలభారత పాఠశాలోపాధ్యాయ సమాఖ్య ఆంధ్ర ప్రదేశ్‌శాఖ అధ్యక్షులు శ్రీ కె. జనార్దనరావు నేడు విజ్ఞప్తి చేశారు.

పంచాయతీరాజ్ సంస్థల క్రింద విద్యా ప్రమాణాలు పడిపోవడానికి, ఉపాధ్యాయుల కష్టాలు ఎక్కువ అవడానికి కారణాలను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలని ఆయన చెప్పారు.

దీర్ఘకాలంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు కోరారు కమిషన్ నివేదిక చేసిన కేంద్ర కమువుపత్యం అమలు జరగాలని కోరుతున్నారు. అమలు జరపనందుకు విచారం వ్యక్తంచేశారు. హైదరాబాదులో కాంగ్రెసు సభలు జరుగుతూండగానే ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి కేంద్ర కమువుపత్యాన్ని అమోదిస్తూ ప్రకటన చేస్తారనే ఆశాభావం వ్యక్తంచేశారు.

జిల్లాలో ఉపాధ్యాయ సంక్షేమ నిధి ఏర్పాటువల్ల ప్రస్తుత పరిస్థితులో ఉపాధ్యాయులకు ఎంతవరకు ప్రయోజనం కలుగుతుందనే అంశంపై సందేహం వ్యక్తం చేశారు.

బళ్ళారి జిల్లాలో మద్య నిషేధానికి స్వస్తి

బళ్ళారి, జనవరి 2

బళ్ళారి జిల్లాలోని వివిధ తాలూకాల్లో నిన్న లాంఛనప్రాయంగా కల్లుదుకాణాలు తెరవటంతో 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న మద్య నిషేధానికి స్వస్తి చెప్పబడింది.

ముద్రాసుకు సోషియలిస్టు ప్రతినిధివర్గం రాక

మద్రాసు, జనవరి 2

రేపు యిక్కడ ప్రారంభం కానున్న రెండవ ప్రపంచ తమిళ మహాసభలో పాల్గొనడానికి ప్రొఫెసర్ ఇ. పి. తెరిషేవ్ నాయకత్వాన బయలుదేరిన సోషియలిస్ట్ ప్రతినిధివర్గం విమానంలో నేడిక్కడకు వచ్చింది.

భారత యుగోస్లావియా సాంస్కృతిక సంఘ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 2

భారత-యుగోస్లావియా సాంస్కృతిక వినిమయ కార్యక్రమం సంయుక్త మిటీ సమావేశం జనవరి 28న యిక్కడ ప్రారంభమవుతుంది. కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

1968-69 సంవత్సరానికి సాంస్కృతిక వినిమయ కార్యక్రమానికి కమిటీ తుది రూపం యిస్తుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి యుగోస్లావియా సాంస్కృతిక సంబంధాల ఫెడరల్ కమిషన్ అధ్యక్షుడు దుసన్ మెట్రోవిక్ నాయకత్వాన ప్రతినిధి వర్గం జనవరి 6న ఢిల్లీ వస్తారు.

ఆదివాసి ప్రజలకు అభివృద్ధిపథకాలు

న్యూఢిల్లీ, జనవరి 2

దేశంలోవున్నమూడు కోట్లమంది ఆదివాసీ ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి త్వరలో ఎక్కువ పాంతాల్లో ఆదివాసీ బ్లాక్‌లు తెరవబడతాయి

ప్రస్తుతం 50 శాతంకంటే తక్కువ ఆదివాసులున్న మార్గం 415 బ్లాకులు 43 ప్రత్యేక బహుళార్థసాధక బ్లాకులు, ఏర్పాటుచేయబడ్డాయి.

సోషలిస్టు ఉద్యమంపై నూతన అధ్యాయం

శ్రీ యస్. యం. జోషి ప్రకటన

హిమాయతనగర్, జనవరి 1

దేశంలోని సోషలిస్టు ఉద్యమంలో యస్. యస్. పి. తృతీయ మహాసభ నూతన అధ్యాయాన్ని సృష్టించిందని అధ్యక్షులు శ్రీ యస్. యం. జోషి చెప్పారు. నేటి రాత్రితో మహాసభ పూర్తయింది.

మహాసభ పూర్తైన విలేకరుల సమావేశం అయిందని తెలిసిన సమాచారాలు చెప్పుకున్నాయని శ్రీ జోషి పిటిఐకి తెలియజేశారు.

అవినీతిరహితమైన కాంగ్రెసు దుష్పరిపాలనను నివారణ చేయడానికి ప్రయత్నిస్తూ దేశవ్యాపిత సోషలిస్టు ఉద్యమం అభివృద్ధి చెందుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

మహాసభలో పాల్గొన్న అధిక సంఖ్యాక ప్రతినిధులు, ఆహ్వానితులు తర్కాలలో పాల్గొని, భాషా విధానంపైన, తమిళ రాష్ట్ర పోరాట కార్యక్రమంపైన అనేక నిర్ణయాలు జేశారని పార్లమెంటు సభ్యులు శ్రీ ఎం. ఆర్. మాయే చెప్పారు. యస్. యస్. పి. ప్రజా పార్టీ అని మహాసభలు విరూపించాయి అని అన్నారు.

కాంగ్రెస్ ఆధిపత్యం స్వస్తికి ప్రజాపోరాటం

ప్రజానీకానికి యస్. యస్. పి. మహాసభ పిలుపు

గయ, జనవరి 1

కేంద్రప్రభుత్వం గనుక మూడు మాసాల లోపుగా తాము రూపొందించిన 12 డిమాండ్లను అమలు జరపకపోతే సామూహిక శాసనోల్లంఘనతోసహా వివిధ రూపాలలో శక్తివంతమైన ఆందోళన సాగిస్తామని నేటితో ముగిసిన సంయుక్త సోషలిస్టుపార్టీ మహాసభ తీర్మానించింది.

ఈ ఆందోళన సామూహిక, వ్యక్తిగత సత్యాగ్రహాలు, సమ్మెలు, బంద్‌లు, సత్యాగ్రహం, తదితర రూపాలలో సాగుతుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

తక్షణం వస్తువుల వ్యయం నెలకు రు. 1500 లకు మించకుండా పరిమితి విధించి, దేశంలో పెరిగిపోతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలి. ధాన్యాలను, జనవరి ఇన్సూరెన్సు, అన్ని విదేశ వాణిజ్యాలను జాతీయం చెయ్యాలి. రాజకీయ ఋణాలను, యితర రాయితీలను రద్దు చెయ్యాలి. బ్యాంకులను ప్రభుత్వ ఆధీనాన్లకు యిస్తున్న ప్రత్యేక రాయితీలను నిరోధిస్తున్న అన్నిటిని వ్యక్తపరిచారు.

అన్ని స్థాయిలలోను కేంద్రీకరించబడి వున్న దొంగ వంపకను వెలికి తీయడానికి, అవినీతి సంబంధించిన అన్ని కేసులను పరిశీలించడానికి ప్రత్యేక కమిషనర్ నియమించాలి. అక్రమ వర్తకుల నిరోధకచట్టాన్ని, దేశరక్షణ చట్టాన్ని పారిశ్రామిక భద్రతను విస్తృతం ఉపసంహరించుకోవాలి ఉద్యోగాల్లోను, ఇతర రంగాల్లోను వెనుకబడిన వారికి, షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేక ఉద్యోగవకాశాలు కల్పించేటట్టు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలి, ఉత్పత్తి ఖర్చులను, అమ్మకం ధరలను అనుగుణంగా ధరల విధానాన్ని రూపొందించాలి. ఆహారధాన్యాల ధరలు రెండు సంవత్సరాలలో 18 శాతంకంటే మించకుండా ధరల స్థిరత్వం పెంచాలనీ తెలియజేశారు.

దేశంలో మతపరమైన సమస్యలను నెలకొల్పవలసిన అవసరం ఎంతగానో కలదు. మతసామరస్యాన్ని దెబ్బతీయడానికి కల్గిస్తున్న ప్రయత్నాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెసు అధికారాన్ని స్వస్తిపరిచేందుకు జరుగుతున్న ఈ పెద్ద పోరాటంలో యువజనులు, విద్యార్థులు కార్మిక కర్షకులు, మహిళలు పాల్గొనవలసిందిగా మహాసభ పిలుపునిచ్చింది.

కాంగ్రెసు పాలనలోని దోషాన్ని విమర్శిస్తూ ప్రజలు గొప్ప పోరాటం నడపేందుకు సన్నాహాలు చేయవలసిందిగా జాతీయ కమిటీని మహాసభ ఆదేశించింది.

తాము రూపొందించిన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి ప్రజాకాముకరణ చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలకు, పార్లమెంటు

(మిగతా 2 వ పేజీలో)

మేక - పులి స్నేహం!



'ప్రైవేటు రంగానికి సహాయకారిగా ప్లానింగ్ నిర్వహించబడుతుంది' — వార్త.

— శంకర్స్ వీక్లీ సౌజన్యంతో

బ్యాంకుల జాతీయకరణకు విజ్ఞప్తి

ప్రజా సోషలిస్టుపార్టీ మహాసభ తీర్మానం

వరంగల్, జనవరి 2

బ్యాంకులు జనరల్ ఇన్సూరెన్సు, ఋణాలు యిచ్చే పెద్ద పెద్ద సంస్థలను తక్షణం జాతీయం చెయ్యాలనీ తద్వారా ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం, లఘు పరిశ్రమలతో సహా ప్రధాన రంగాలకు ఋణాలను తరలించవచ్చునని ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ మహాసభ డిమాండు చేసింది

బ్యాంకులపై సామాజిక అజమాయిషీ ప్రజల కమిటీ తుచిచి. పెట్టుబడిదారుల సంతృప్తి పరచడానికి మాత్రమే ఉద్దేశించబడిన ఆర్థిక పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

మేనేజింగ్ ఏజన్సీ పద్ధతి పారిశ్రామిక అభివృద్ధికి అడ్డంకిగా వుందనీ, అందువల్ల దాన్ని వెంటనే రద్దు చేస్తూనే, గుత్త పెట్టుబడిదారులకు సహాయం చేసే వైపు పెట్టింగు విధానాన్ని పూర్తిగా మార్చాలనీ ప్రదుత్వరంగంలోకి అనుపరిస్తున్న వైపు అరికి సమూలంగా మార్చుకుని, అభివృద్ధికి, పోషణకు అభివృద్ధికి వినియోగించే ప్రణాళిక రూపొందించాలనీ తెలియజేశారు.

ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధించేంతవరకు, ఆహార మండలాలను రద్దుచేయాలి. ప్రదుత్వమే రైతులకు కనీస గిట్టుబాటు ధరలకు ఆహార ధాన్యాలను సేకరించాలనీ అనిచెప్పి దేశం అంతటా ఆహార ధాన్యాలను సరఫరా చెయ్యడానికి వీలుగా అవసరమైన నిల్వలు ఏర్పాటు చెయ్యాలనీ మరో తీర్మానం ఆమోదించారు.

అబ్దుల్లాపై ఆంక్షలు రద్దు

న్యూఢిల్లీ, జనవరి 2

షేక్ అబ్దుల్లాపై గల ఆంక్షలన్నింటినీ నేటి ఉదయంనుంచి రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

1970 నాటికి దేశంలో 16 లక్షల టెలిఫోన్లు

శ్రీ గుజ్రాల్ వెల్లడి

జైపూర్, జనవరి 2

1970 నాటికి సుమారు 60 లక్షలమంది వినియోగదారులకు టెలిఫోన్లు సరఫరా చేయడంలో రు. కాని 16 లక్షల టెలిఫోన్లు మాత్రమే అన్నటికి లక్ష్యమౌతాయనీ కేంద్ర దూరసంచార మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ టెలిఫోన్ ఎక్స్ఛేంజీకి శంకుస్థాపన చేస్తూ ఆయన పై విషయం చెప్పారు.

భారత దేశంలో టెలికమ్యూనికేషన్లకు అవసరమైన అన్ని పరికరాలు టెలిఫోన్లు ఎక్స్ఛేంజీలు, కాక్రియల్ కేబుల్స్ మైక్రోవేవ్ పరికరాలు యిప్పుడు తక్కువ ధరకు అవుతున్నాయనీ ఇతర దేశాలకు పై పరికరాలను ఒక కోటి రూపాయల విలువకలవి ఎగుమతి చేశామనీ చెప్పారు.

డా॥ కె. యల్. రావు రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 2

కేంద్ర విద్యుత్ పంపిణీ మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రసంగం నేటి సాయంత్రం విద్యుత్శక్తిపై ఆకాశవాణిలో రేడియోప్రసంగం చేస్తారు.

దేశమంతటా 'ఈద్'

సామూహిక ప్రార్థనలు

న్యూఢిల్లీ, జనవరి 2

యావత్ ప్రపంచ వ్యాప్తంగా ప్రార్థనలు, ఉత్సవాలు జరుపుకున్న రంజాన్ మాసం ముగింపు సందర్భంగా నేడు ఢిల్లీలో ముస్లిములు ఈద్ ప్రార్థనలు జరిపారు.

జామా మసీదువద్ద ప్రార్థనలు జరిపిన 2 లక్షల ముస్లిములలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, కేంద్రమంత్రులు, ముస్లిం దేశాలకు చెందిన దౌత్యఉద్యోగులు ఉన్నారు.

ప్రధాని సందేశం

ఈద్ పండుగ సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒక సందేశ మిచ్చారు.

ఇలాంటి పవిత్రమైన దినాలలో దేశ ప్రజలు ఉత్తమ లక్ష్యాలను మననం చేసుకొని సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బొంబాయిలో

బొంబాయిలో కూడా వలుచోట్ల ఈద్ ప్రార్థనలు జరిగాయి.

ప్రధాన ప్రార్థనా సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి శ్రీ రఫీక్ జకారియా వలు అరబ్ దేశాల కాన్సుల్ అధికారులు పాల్గొన్నారు.

కలకత్తాలో

కలకత్తానగరంలో లక్షమంది ముస్లిందు నేటి ఉదయం మైదానంలో సామూహిక ప్రార్థన జరిపారు

ప్రార్థన అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి పోస్ ప్రసంగించారు.

నగరంలోని యితర ప్రాంతాల్లో కూడా వలు మసీదుల్లో ప్రార్థనలు జరిగాయి.

విశాఖ కమ్యూనిస్టు పార్టీ కొత్త కార్యవర్గం

కార్యదర్శిగా శ్రీభద్రం ఎన్నిక

విశాఖపట్టణం, జనవరి 2

విశాఖజిల్లా కమ్యూనిస్టు సమితి 8 వ మహాసభ నిన్నటితో యిక్కడ ముగిసింది రాష్ట్రసభ సభ్యుడు శ్రీ యం. వి. భద్రం సమితి నూతన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రయుతులు గుజ్జు రామారావు, పైలా వీరభద్రరావు సహాయ కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డారు. వీరిముగ్గురూ శ్రీయుతులు జి. విజయకుమార్, భద్రయ్య రెడ్డి, జానకి సభ్యులు శ్రీతి గోవిందమ్మ, పి.వి. రమణ, మేకా సూర్యారావు కోమాపల నారాయణ మూర్తి మొత్తం 9 మంది కార్యవర్గంగా వ్యవహరిస్తారు.

రాష్ట్ర మహాసభకు 12 మంది ప్రతినిధులను కూడా ఈ మహాసభలో ఎన్నుకున్నారు.

రాజీనామా చేయనున్న సైగాన్ సైనికాధికారి

సైగాన్, జనవరి 2

సైగాన్ ప్రదుత్వ ప్రధాని సేనానాయకుడు జనరల్ గ్యేన్ కావ్ తన పదవికి రాజీనామా యివ్వవలసిందిగా అడిగినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా నేడిక్కడ తెలియవచ్చింది. ఆ అధికారి వయస్సు 37 సంవత్సరాలు. సైనికులకు దేశాన్ని పునర్నిర్మించడం అతని ప్రత్యేక బాధ్యత.

సైగాన్ సైనికులలాగా పునర్నిర్మాణ బాధ్యత కూడా తాంగ్‌కు వప్పగించవలసిందిగా సైగాన్‌లో అభివృద్ధి చెందుతున్న వాతావరణం తాంగ్ చాలా శక్తివంతుడని అమెరికా వర్గాలు విశ్వసిస్తున్నాయి.

అనేక నెలలుగా సైన్యంనుంచి ప్రదుత్వ పర్యవేక్షణ నుండి విముక్తంచేయాలని తాంగ్ కోరుతుంటున్న విషయం యిక్కడి చాలామందికి విదితమే.

కలకత్తాలో రాష్ట్రపతికి నల్లజెండాల ప్రదర్శన

కలకత్తా, జనవరి 1

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ యిక్కడి నోపాక్కు సమీపంగా పున్న రామకృష్ణ మఠం సాంస్కృతిక సంస్థ వార్షికోత్సవాలపై గోష్ఠిప్రారంభించడానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని కలకత్తానగరి సోషలిస్టు పార్టీకి చెందిన సుమారు 50 మంది వాలంటీర్లు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

టీ త్రాగి బాలుని మృతి

కాళ్ళకూరు, జనవరి 2

నిన్న యిక్కడ ఒక కుర్రవాడు టీ త్రాగిన తక్షణం మరణించాడు.

అదే ప్రదేశంలో టీ త్రాగిన బాలా మంది తీవ్రంగా బాధపడుతున్నారు.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

అధికార భాషగా మహారాష్ట్ర భాష

12 వ సాహిత్య మహాసభ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 1

మహారాష్ట్ర భాషను అధికారభాషగా వినియోగించాలనీ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు వెంటనే మహారాష్ట్రభాషను బోధనాభాషగా ప్రవేశపెట్టాలనీ నాగపూర్‌లో జరిగిన 12 వ మహారాష్ట్ర సాహిత్య మహాసభ ప్రదుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జనవరి 7 న హిందీ దినోత్సవం

సేఠ్ గోవిందదాస్ ప్రకటన

జబల్‌పూర్, జనవరి 2

అఖిల భారత హిందీ దినోత్సవం జనవరి 7 న జరపాలనీ, ఆనేక ప్రదేశాలలో, బహిరంగసభలు జరపాలనీ యువకులను, వివిధ సాహితీసంస్థలను అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళన అధ్యక్షులు శ్రీ సేఠ్ గోవిందదాస్, ఎం. పి. ఇక్కడి ఒక వ్యక్తిగత ప్రకటనలో తెలియజేశారు. ఆ నేడ ప్రమాణ స్వీకారం మాత్రమే చెయ్యాలనీ, హర్తాళ్లు, ప్రదర్శనలు జరపరాదనీ విజ్ఞప్తి చేశారు.

విద్యాణి గూడ్సు యార్డులో ఒక దొంగ మృతి

బొంబాయి, జనవరి 2

నేటి ఉదయం కళ్యాణి గూడ్సు యార్డులో మద్య రైల్వే రక్షకదళ సిబ్బంది వాగన్ నుండి పడుచుండి ఎక్కుతుపోయి దొంగను కాల్చివేశారు.

ప. బెంగాల్ రాజ్యాంగ సంక్షోభం

రాష్ట్రపతి పాలనకు కేంద్రం విముఖత

ఘోష్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీని ప్రవేశ పెట్టాలని యత్నం

న్యూఢిల్లీ, జనవరి 2

పశ్చిమబెంగాల్‌లో ఏర్పడిన రాజ్యాంగ సంక్షోభం ఎరిస్కారానికి. కేంద్రం ఏమి చెయ్యాలో ఇంకా నిర్ణయించుకో లేదు. ఇందుకోసం అనుసరించే మార్గం తేలగు లేనిదిగానూ, రాజ్యాంగ విధి విహితం గానూ వుండేలా చూడాలని కేంద్ర ప్రభుత్వ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించే విషయం యోచించడంలేదని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న పత్రికల వారితో చెప్పారు.

ఘోష్ మంత్రివర్గం విశ్వాస తీర్మానం ప్రతిపాదించుకోవడానికి వీలుగా, గవర్నర్ చేత శాసనసభ సమావేశం జరిపించాలనే వారు యిప్పటికీ యోచిస్తున్నారు.

అది జరిగితే శాసనసభ పునరుద్ధరణను బిక్య పంచుటన పడం యిద్దగించేదీ లేదీ లేదుతుంది. ఆ నెపాన్ని బిక్య పంచుటపై నెట్టివేసి, అప్పుడు రాష్ట్రపతి పాలనకు ఆదికారాలను పార్లమెంటు దఖలు పరచుకోవడానికి వీలవుతుందని వారి భావన.

రాజ్యాంగపరమైన యీ చిక్కు పరిస్థితికి యేదో ఒక పరిష్కారం దొరికితే, ఆ వెంటనే, పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ వారికి ఘోష్ మంత్రి వర్గంలో చేరడానికి అనుమతించవచ్చని కేంద్ర కాంగ్రెస్ నాయకులు ఆశిస్తున్నారు.

రాష్ట్రపాలనలో ఘోష్ పక్షానికి సంపూర్ణమైన సంఖ్యాధిక్యత వున్నప్పుడే రాష్ట్రపతి పాలన విధించే సమస్యే ఉత్పన్నం కాదని కేంద్రపాలకులు అంటున్నారు. రాష్ట్రపతి పాలన విధించడం అంటే బిక్య సంపుటనకు నైతికబలం చేకూర్చినట్లవుతుందనీ ఘోష్ మంత్రివర్గంలో చేరే విషయంలో రాష్ట్ర కాంగ్రెస్‌లోని యువ వర్గాలవారి మద్దతు పూర్తి ఏకీభావం వుందని కూడా వారు చెబుతున్నారు. (యు.ఎన్.ఐ.)

ఉత్తరప్రదేశ్‌లో రిటైర్మెంటు పథకం

రాష్ట్రప్రభుత్వోద్యోగుల నిరసన

అల్లాహాబాద్, జనవరి 1

ఉత్తరప్రదేశ్‌లో తనున్న ఆర్థికసంక్షోభంలో పొదుపుచిహ్నం క్రింద రిటైర్మెంటు వయస్సాన్ని అనుకు జరిపితే వివిధశాఖలలో 3 వెలమంది ఉద్యోగులు నిరుద్యోగులు కావడానికి అవకాశాలున్నాయి.

రిటైర్మెంటు విషయం రెండవ దశను అనుకు జరవాలనే ప్రభుత్వ ప్రతిపాదన వల్ల రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

గం మేమానంలో లక్నోలో ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రిటైర్మెంట్ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు కల్పించ బడతాయని వాగ్దానం చేశారు. ఆర్థికస్థితి ప్రస్తుతం వచ్చిన ఈ ప్రతిపాదన ఉద్యోగులకు విభ్రాంతి కలిగించింది.

రిటైర్మెంటు పథకానికి వ్యక్తి చెప్పవలసిందిగా ఉద్యోగ సంఘం నాయకులు శ్రీయుతులు వి. హెచ్ దుత్తా. హెచ్. ఏ నిగమ్ ముఖ్యమంత్రిని కోరారు.

(యు. ఎన్. ఐ.)

రాష్ట్రపతికి డాక్టరేట్

బహూకృతి

మదురై యూనివర్శిటీచే జనవరి 4 న

మదురై, జనవరి 2

జనవరి 4 న జరుగనున్న ప్రత్యేకస్థాన కోత్సవంలో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు మదురై యూనివర్శిటీ డాక్టరు పట్టాను బహూకరించ నున్నది.

మద్రాసు గవర్నర్ శ్రీ సర్దార్ ఉజ్జల్ సింగ్ అధ్యక్షత వహించుతారు.

ఇక్కడకు 6 మైళ్ళ దూరంలోని నాగమలై పుదుకోటైలో మదురై యూనివర్శిటీ అవరణను కంకస్థాపన చేస్తారు. ఈ ఉత్సవానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్రపతి 4 వ తేదీ ఉదయం మద్రాసు నుండి ఇక్కడకు వస్తారు, తిరిగి అదేరోజు తిరిగి వెళతారు.

శ్రీ మహాదేవ్ సింగ్ ఎన్నిక

ఐ.యల్.టి.డి. కంపెనీస్ఫాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడుగా

హైదరాబాద్, జనవరి 2

ఐ. యల్. టి. డి. కంపెనీస్ ఫాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడుగా హింద్ మజ్దూర్ సభ నాయకుడు శ్రీ వి. యస్ మహాదేవ్ సింగ్ ఎన్నికయ్యారు.

డిసెంబరు 30, 31 తేదీలలో అంగుంటూరులో జరిగిన అసోసియేషన్ 21 వ వార్షిక మహాసభలో ఆయన ఎన్నుకోబడ్డారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ కె. కన్నన్ (మైసూర్), ప్రధాన కార్యదర్శిగా శ్రీ రాజు మోహన్‌రావు ఎన్నికయ్యారు.

తెలంగాణా విద్యార్థి కేంద్ర కార్యాచరణ కమిటీ సమావేశం

జనవరి 6 న; కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, జనవరి 1

తెలంగాణా విద్యార్థి కేంద్ర కార్యాచరణ కమిటీ సమావేశం జనవరి 6 న హైదరాబాద్‌లో జరుగుతుంది. భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం సమావేశ లక్ష్యమని కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. కె అఫ్జాలుద్దీన్ నేడు ప్రకటించారు.

ఆయన ప్రకటనలో ఇలా వుంది.

తెలంగాణా విద్యార్థి కేంద్ర కార్యాచరణ (నగరసభ్యులు) కమిటీ నేడిక్కడ సమావేశమై మొత్తం పరిస్థితి సమీక్షించింది. రేపటి ద్వారాను, వ్యక్తులద్వారాను అందిన సమాచారాన్ని బట్టి నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలలో సమ్మె పూర్తిగా కొనసాగుతోందని సమీక్ష జరిపింది.

హైదరాబాద్ స్కూల్స్ విద్యార్థుల బహిరంగసభ 3 వ తేదీ బుధవారం సికింద్రాబాద్‌లో జరుగుతుంది కార్యాచరణకమిటీ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. లింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ అఫ్జాలుద్దీన్ ప్రసంగిస్తారు. శాంతియుత ప్రదర్శనద్వారా విద్యార్థులను సమీకరించడానికి ఆయన కోరారు.

పాత సిటీలోని వివిధ స్కూళ్ళ విద్యార్థుల శాంతియుత ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న కమిటీ సభ్యురాలు శ్రీ ఆజీజ్ పాషాను అరెస్టుచేయడాన్ని కేంద్రకార్యాచరణ కమిటి, నగరశాఖ ఖండిస్తున్నది. ధార్మనార్ ప్రాంతంలో పర్మిట్ యిన్ పెర్మిట్ అతన్ని తీవ్రంగా కొట్టి తీవ్రపరిణామాలకు గురిచేశారు. తెలంగాణ విద్యార్థులు ఈరోజున శృంఖలాలను చూస్తూ ప్రేక్షకుల్లా మిన్నకుండరోయి. 144 వ సెక్షన్‌ను విధించకుండా ప్రదర్శనను అనుమతించనని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనడం అన్యాయకరం. ధార్మనార్ సర్కిల్ కమిషనర్ తన ఇంటముగుంటను తెరిచారు. తమ విధిమైన పద్ధతులద్వారా మా న్యాయమైన పోరాటానికి అవరోధం కలిగించలేరని మేము హెచ్చరిస్తున్నాం.

పోలీసు అసిస్టెంట్ కమిషనర్ . 1 ధార్మనార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పైన తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాం.

కేంద్ర కార్యాచరణ కమిటీ సమావేశానికి అనేకు పేరర్లు, కార్యవర్గ సభ్యులు అందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

హోనోయ్ శాంతి సూచనపట్ల అమెరికా వైఖరి

వాషింగ్టన్, జనవరి 2

అమెరికా విమానదాడులను, ఇతర యుద్ధకార్యాల్ని ఆపివేసి సంధానాలకు సిద్ధమైనని ఉత్తర వియత్నాం చేసిన ప్రకటనను విదేశాంగశాఖ పరిశీలిస్తున్న దని అమెరికా ప్రతినిధి అన్నారు.

జైపూర్ లో టెలెక్స్ సర్వీస్ ప్రారంభోత్సవం

జైపూర్, జనవరి 2

కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ నేడిక్కడ 50 లైన్ల టెలెక్స్ ఎక్స్ఛేంజికి ప్రారంభోత్సవం జరిపారు.

దేశంలో ఏర్పాటయిన ఇటువంటి ఎక్స్ఛేంజిలలో ఇది ఇరవై యోది. ఈ ఎక్స్ఛేంజి నిర్మాణానికి 20 లక్షలు అయ్యింది. జైపూర్‌నుంచి 10 నగరాలలో, 03 దేశాల్లో ఈ ఎక్స్ఛేంజిల్లో వార్తా సంబంధాలు ఏర్పడినాయి.

వచ్చే ఫిబ్రవరి నాటికి మరో అయిదు నగరాలకు టెలెక్స్ సౌకర్యం వస్తుందనీ 1968 నాటికి 30 నగరాలకు విస్తరించు తుందని గుజ్రాల్ అన్నారు.

వియత్నాం పోరాట విరమణగడువు పొడిగింపు

సైగాన్, జనవరి 2

బారతీయ కాలమాన ప్రకారం ఈరోజు తెల్లవారుజామున 3½ గంటలకు వియత్నాం పోరాట విరమణ గడువు (33 గంటలు) ముగిసుతుండగా యుద్ధవిరామం ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులు ప్రారంభించింది.

పోరాట విరమణ కాలంలో 82 పక్షాలు గెరిల్లాలు ఉల్లంఘనలు జరిపారని అమెరికా అధికారులు అంటున్నారు.

కొయ్నా బాధితుల సహాయార్థం రు. 11, 111 లు

హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ వారిచే

హైదరాబాద్, జనవరి 1

సాంవత్సరిక పారిశ్రామిక ప్రదర్శనను నడుపుతున్న హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీవారు కొయ్నా భూకంప బాధితుల సహాయార్థమై రు. 11,111 లను కేంద్ర హోం మంత్రి శ్రీ దువ్వూరి నేడిక్కడ సమర్పించారు.

అక్కడికక్కడే సమూలైన దానాలు మరొక వెయ్యి రూపాయల నిధిని ఆయనకు సమర్పించారు.

త్రిస్కూల్ ప్రమాదం

3 గురి మృతి

నిర్మల్, జనవరి 1

అర్మూరులోని నిర్మల్‌లోని ఆదిలాబాద్ రహదారిపై ఒక బస్సు బోల్తాపడిన కారణంగా ముగ్గురు మృతి చెందారు. 23 మంది గాయపడ్డారు.

మృతిచెందినవారు పద్నిక్ పక్కన్న బాలుడు చెందిన ఉద్యోగులు.

నూన్నతి నూనె శుద్ధి కర్మాగార విస్తరణ

శ్రీ చావిలా ప్రకటన

గౌహతి, జనవరి 1

గౌహతి సమీపంలోని నూన్నతి ప్రభుత్వ నూనెశుద్ధి కర్మాగార శక్తిని విస్తరించ దలచి దానికి కేంద్రప్రభుత్వం ఆమోదించిందని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చావిలా నేడిక్కడ ప్రకటించారు

1962 లో ప్రభుత్వ రంగంలో నూనెశుద్ధి కర్మాగారాలను ప్రారంభించారు. ఈ కర్మాగారం 8 వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో శ్రీ చావిలా ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

రాష్ట్రంలో మరొక నూనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించవలసిందిగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి చేసింది అని ఆయన అన్నారు.

ఇళ్లు, స్థలాల ధరల తగ్గుముఖం

ఇళ్ల నిర్మాణం పూర్తిగా బంద్

బొంబాయి, డిసెంబరు 23

బొంబాయినగరంలో ఇళ్ల స్థలాల ధరలు, కట్టిన ఇళ్ల ఫ్లాటుల ధరలు అకస్మికంగా పడిపోయాయి. సంవత్సరం మధ్యలో ఈ తగ్గుదల ప్రారంభమై ఈ డిసెంబరులో అత్యంత క్షీణిస్థాయికి పడిపోయింది

అంధేరీ, కుర్లా రోడ్డు ప్రాంతంలో ఏడాది క్రితం చదరపుగజం 1 కి 70 నుంచి 80 రూపాయలవరకు ధర ఎరిగేది. ఇప్పుడు చదరపుగజం 1 కి 30, 40 రూపాయలకు ధర పడిపోయింది. అలాగే నగరంలోని ఇతర ప్రాంతాలలోనూ ధర తగ్గినప్పటికీ కొనేవారు కన్పించడంలేదు.

అలాగే కట్టిన ఇళ్ల - ఫ్లాట్స్ - ధర కూడా తగ్గిపోయింది. మలబార్ హిల్, మలబార్ హిల్ ప్రాంతాల్లో ఫ్లాటుల ధర ఒకప్పుడు చదరపు అడుగు 1 కి 100 రూపాయలకు పైగా ఎరిగేది. ఇప్పుడది 70 రూపాయలకు పడిపోయింది.

ఇతర ప్రాంతాల్లోనూ పాత్ర ధరలు ఇదేవిధంగా పడిపోయాయి. అంధేరీ ధర తగ్గించి కొనేవారు కన్పించక అనేకఫ్లాట్స్ ఖాళీగా వున్నాయి.

ఈ అకస్మిక తగ్గుదల పరిణామం ఇళ్ల నిర్మాణం దాదాపు ఆగిపోయింది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సరుకుల ధర పడిపోయింది. ఒకప్పుడు 150 రూపాయల ధర పలికే 3 యువర్ యిప్పుడు 80 నుంచి 90 రూపాయల ధరకే దొరుకుతుంది. ఒకప్పుడు నెమ్మ యిటుకల ధర 120 నుంచి 150 రూపాయలు వుండగా, ఇప్పుడు కేవలం 70 నుంచి 90 రూపాయల ధర మాత్రమే వుంది.

పడిపోయిన సంపత్తులలో దాదాపు పది రెట్లు పెరిగిన స్థలాల ధరలు ఒక యేడాది లోపల 40 శాతం పడిపోయాయి. పైగా పెట్రోల్ పైప్సు ఎత్తిక వ్యాపకర్త పరిహరించాడు.

వేటపాలెం సమితి ప్రాంత గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమావేశం

చీరాల డిసెంబరు 31

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా వేటపాలెం పంచాయతీ సమితి యేరియా గ్రామ పంచాయతీ (మిని స్టేరియల్) ఉద్యోగుల సర్వసభ్య సమావేశము చీరాల మునిసిపల్ హైస్కూలు భవనములో జరుపబడినది. యీ సమావేశములకు జిల్లా సంఘ ప్రెసిడెంటు శ్రీ కె. వి. కృష్ణదాసు అధ్యక్షత వహించారు. ఎలుపుకు సంఘ కార్యకర్తలు ప్రసంగించిన పిదప కార్యవర్గము ఎన్నుకొనగా ప్రెసిడెంటు శ్రీ టి. కేదారయ్య, వైస్ ప్రెసిడెంటు శ్రీ ఏ యస్. రామమూర్తి కార్యదర్శి శ్రీ యం. గోపాలరావు సంయుక్త కార్యదర్శిగా శ్రీ వి. హనుమంతరావు కోశాధికారిగా శ్రీ యం. ఎస్. ప్రకాశ్ విరుగానుండా మరి అనుగుణ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి,

ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయ భాషలు

విద్యార్థి ఫెడరేషన్ వైఖరిపై శ్రీ సుధాకరరెడ్డి వివరణ

హైదరాబాద్, జనవరి 1

ఇంగ్లీషు భాష స్థానంలో ప్రాంతీయ భాషలను నెలకొల్పే విధానానికి అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అనుకూలం. భారతదేశ సంస్కృతి పురోగమనానికి ఇదొక్కటే మార్గమని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సుధాకరరెడ్డి నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు

ఆయన తన ప్రకటనలో యింకా ఇలా తెలిపారు:

"ఇంగ్లీషుకు స్థానంలో అనువైన ఎన్నికలో హిందీ సంధాన భాషగా మార్చు చేయాలనే ఉద్దేశాన్ని కూడ విద్యార్థి ఫెడరేషన్ బలపరుస్తున్నది. ప్రస్తుత పరిస్థితులలో దక్షిణ భారత దేశానికి, హిందీయేతర ప్రాంతాలకు సంబంధించి ఇంగ్లీషు స్థానంలో హిందీని దత్తపరం పెట్ట అత్యావశ్యకమవుతుంది. హిందీయేతర ప్రాంతాలలోని ప్రజల భయాన్ని తొలగించడానికిగాను హిందీయేతర రాష్ట్రాలపై హిందీని దత్తపరుచుటకు ఎండిట్ నెహ్రూ వాగ్దానం చేశారు. ఆయన వాగ్దానానికి భాషావిదులూ కొంతమేరకు వత్తిడ్నపరిచి తీర్పులిచ్చారు. ఆయన ఈ విధమైన వివరణ ప్రతిపాదించి సాధ్యమైనంతమేరకు విద్యార్థులను మార్చినా కాని అవి విద్యార్థులలోనుండి వస్తున్నాయి."

"ఇంగ్లీషుస్థానంలో ప్రాంతీయ భాషలను నెలకొల్పుటంతా హిందీని దత్తపరంద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలను సమానంగా న్యాయాన్ని చేకూర్చడం. భారత దేశ సంస్కృతిని పురోగమింపజేయడం సాధ్యమౌతుంది. కాంగ్రెసు ప్రభుత్వం తన భాషా విధానద్వారా ప్రాంతీయ భాషలను తగినంత నిష్ఠాన్ని చేకూర్చింది."

"ఉత్తర భారతదేశంలో హిందీ భాషోన్మాదులు, కొన్ని ప్రాంతాలలో ఇంగ్లీషుభాషోన్మాదులు సాగిస్తున్న ఆందోళనను విద్యార్థి ఫెడరేషన్ వ్యతిరేకిస్తున్నది.

"తమ తమ ప్రాంతాలలో ఇంగ్లీషు స్థానంలో తమ మాతృభాషగా హిందీ ఉండాలని డిమాండ్ చేస్తూన్న హిందీ విద్యార్థుల ఆందోళనను బలపరుస్తున్నాం. అదే సమయంలో హిందీయేతర ప్రాంతాలలోని విద్యార్థుల దృక్పథాన్ని కూడ అవగాహన చేసుకున్నాం. ప్రస్తుత దశలో భారత దేశమంతటికీ హిందీని ఒకే ఒక సంధాన భాషగా దత్తపరచడనే న్యాయసమ్మతమైన డిమాండ్‌ను బలపరుస్తున్నాం. అంటే (1) ఇంగ్లీషుస్థానంలో ప్రాంతీయ భాషలను నెలకొల్పుట; (2) 14 ప్రాంతీయ భాషలలోనూ యూనివర్శిటీ ఎడిక్షనరీలను కమిషన్ ఏర్పరచుట జరగాలి; (3) జాతీయ ప్రాతిపదికపై వివిధరాష్ట్రాలకు కేంద్రప్రభుత్వాలు కోరినను విధ్యుక్తధారిగా; (4) ఇంగ్లీషు స్థానంలో హిందీని అకస్మికంగా దత్తపరచు అని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ కోరుతున్నది

"తమ తమ ప్రాంతాలలోని విద్యార్థుల దృక్పథాన్ని అవగాహన చేసుకొని విద్యార్థి ఫెడరేషన్ ప్రజలకు విద్యార్థులలో ప్రచారం చేస్తూ విద్యార్థి ఉద్యమంలో మమేకం చేస్తూనాలని విద్యార్థి ఫెడరేషన్ కాలం లున్నంతకాలం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తున్నది. ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయ భాషలను నెలకొల్పాలని ప్రధాన సమస్యనుంచి దృష్టి మళ్ళించడానికి, విద్యార్థుల దృక్పథను పక్కదారి పట్టించడం చేసేందుకు దేశములో ఛాదోన్మాదులు చేస్తున్నట్టు వలలో విద్యార్థులు పడకూడదని విజ్ఞప్తి చేస్తున్నాం. విద్యార్థి ఫెడరేషన్ నమ్మేది సర్వదా విద్యార్థిశ్రేయస్సులో కలసి వుంటే, ఒకటేగా విద్యార్థి ఫెడరేషన్ వైఖరిని వివరించాలని అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తున్నది.

రాయ్‌బరేలీలో 3000 పోలీసుల సమీకరణ

ఇందిరాగాంధి రాకసందర్భంలో

రాయ్‌బరేలి, జనవరి 2

ఇందిరాగాంధి స్వంత నియోజకవర్గమయిన రాయ్‌బరేలీకి ఆమె రాక సందర్భంలో ఎటువంటి సమస్యలు జరగకుండా కావాలేనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 3000 మంది పోలీసులను సమీకరించింది. ప్రధానిరాక సందర్భంలో వారణాసినుంచి రాయ్‌బరేలీ మధ్య బస్సు రాకపోకలను రద్దుచేశారు.

రైల్వే స్టేషన్‌వద్ద రాయ్‌బరేలికి వచ్చే రైళ్లవెంట పోలీసులు పెద్దఎత్తు కాపలాగున్నారు.

అధికార భాషాబిల్లును నిరసనగా యస్. యస్. పి. కొన్ని విద్యార్థి సంఘాలు నల్ల జెండాల ప్రదర్శనకు పిలుపు యివ్వడంతో పరిస్థితి ఈ విధంగా చేసింది.

రాయ్‌బరేలి సమీపంలోని విమానాశ్రయానికి ప్రధాని హెలికాప్టర్‌లో వచ్చారు. ఆమె వెంట వాణిజ్య మంత్రి దినేష్‌సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చరణ్‌సింగ్‌లు కూడా వచ్చారు.

పోలీస్ గాంధీ కలాగారలో ఒక సభను నిర్వహించడానికి ఇందిరా గాంధి పక్షం దగా అల్లాహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు నాయకత్వాన కొంత మంది విద్యార్థులు నల్లజెండాలు చేబూని నిరసన ప్రదర్శన జరిపారు. వెంటనే వారిని పోలీసులు అరెస్టు చేశారు.

మరో గుండె మార్పిడి ఆపరేషన్

కేప్‌టౌన్, జనవరి 2

దక్షిణాఫ్రికా శస్త్రచికిత్స నిపుణులు ఈరోజు మరో గుండె మార్పిడి ఆపరేషను చేశారు

ఆకస్మాత్తుగా మృతిచెందిన 24 ఏండ్ల రంగురాతి యువకుని గుండెను తీసి, వంద ఏడ్చుడు దూరం విరిచి బ్లడ్‌బ్యాంకుకు ఈరోజు అమర్చారు. దక్షిణాఫ్రికా డాక్టర్లు ఇటువంటి ఆపరేషన్ ఇరవయ్ ఒకటి చేశారు.

తిలకవద్ద రైలు ప్రమాదం

గూడ్సు ఇంజన్ డ్రైవరు, అతని అసిస్టెంటు మృతి

హైదరాబాద్, జనవరి 2

దక్షిణ మధ్యరైల్వేలోని షోలాపూర్ - వాడి విభాగంలో వాడీస్టేషను వెళుతున్న గూడ్సు రైలుకు తిలకవద్ద సిగ్నల్ సమీపంలో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో డీజిల్ ఇంజన్ డ్రైవరు, అతని అసిస్టెంటు మరణించారు.

డీజిల్ ఇంజన్, దానిని అనుకుని వున్న వేగన్ పూర్తిగా తగ్గిపోగా, మరో 20 వేగన్‌లు తగ్గిపోతున్నాయి. పోలీసు సంబంధాల అధికారి వివరించారు.

ప్రమాణాలకు అంతరాయం ఏర్పడలేదని పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతున్నదని ఆయన చెప్పారు.

ప్రధాని లక్నోరాక

లక్నో, జనవరి 1

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ రోజు ఉదయం ఢిల్లీనుంచి లక్నో వచ్చారు. ఆమె వెంట కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ వున్నారు.

లక్నో సమీపంలోని అమౌసి విమానాశ్రయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌తో కూడా వెంట తీసుకొని ఆమె తన నివాసం, నిమోజకవర్గమైన రాయ్‌బరేలికి హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్ళారు.

ఆమె రాక సందర్భంలో విమానాశ్రయంలో పోలీసులు సల్లజెండా వెంట తెచ్చిన ఒక యువకుణ్ణి అరెస్టుచేశారు. ఇతను హిందీపేన సమ్మెదే వుంటాడని అనుమానిస్తున్నారు.

జనవరి 9 న శ్రీనంబూద్రిపాద్ కేసు విచారణ

కొచ్చిన్, జనవరి 1

కోస్తు దిక్కరణ నేరం క్రింద కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పై హైకోర్టులో పెట్టబడిన కేసు విచారణను జనవరి 8 నుండి 9 కు వాయిదా వేశారు.

కేరళ హైకోర్టు ఫుల్‌బెంచి వారు ప్రతివాదులను ఏకేమిత్తమై విచారణను లోగడ వాయిదా వేశారు.

శ్రీ నంబూద్రిపాద్‌తరపు న్యాయవాది శ్రీ టి. పి. మీనన్ అర్జీపై విచారణ తిరిగి వాయిదా వేశారు.

ఆయన తరపున ఆరోజున మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ వాదించుతారు. (యు. ఎన్. ఐ)

కరాచీలో రాజకీయ అరెస్టులు

కరాచీ, జనవరి 2

జాతీయ వ్యతిరేక శక్తులు పేరిట అనేకమందిని కరాచీలో పాకిస్తాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది

అరెస్టు అయిన వారి వివరాలను ప్రభుత్వం ప్రకటించలేదు. రాజకీయాలతో ప్రభుత్వంతో సంబంధం వున్నవారిని అరెస్టు చేయడం జరిగిందని మాత్రం చెప్పింది.

టిబెట్ రాజానాలో పాత రెండుపార్టీలకు చెందిన వారి మధ్య తీవ్రంగా ఘర్షణలు జరుగుతున్నాయి.

పి. యస్. పి. ప్రధాన కార్యదర్శికి శ్రీ ద్వివేది లేఖ

కాంగ్రెసేతర మంత్రివర్గాల నుంచి విరమించుకోవాలని

కాన్పూరు, జనవరి 1

కాంగ్రెసేతర మంత్రివర్గాల నుంచి ప్రజా సోషలిస్టుపార్టీ తన భాగస్వామ్యాన్ని వరణ కొంటూ స్వష్టంగా ప్రకటించాలని కోరుతూ రిట్రీ అన్నతిలో చికిత్స పొందుతున్న శ్రీ ద్వివేది పి. యస్. పి. ప్రధాన కార్యదర్శికి ఒక లేఖ రాశారు.

అది సమయంలో కాంగ్రెసును విడిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు పరోక్షంగా గాని, ప్రత్యక్షంగాగాని తోడ్పడరాదని ఆయన తన లేఖలో తెలిపారు.

శ్రీ అన్నాదురై విగ్రహ ఆవిష్కరణ

మద్రాసు, జనవరి 1

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై విగ్రహాన్ని నేడిక్కడ డా. ఎ. రామస్వామి మొదలియార్ ఆవిష్కరించారు.

జాన్సన్ ప్రభుత్వ దుస్సాహసం

సెనేటర్ మోర్స్ విమర్శ

డెట్రాయిట్, జనవరి 2

అమెరికా ప్రభుత్వం వియత్నాంకు తయారవుతున్నదు. అటువంటి యుద్ధమే వస్తే సంప్రదాయక ఆయుధాల ద్వారానాని. లేక అణ్వాయుధాల ద్వారాగాని. అమెరికా విజయం సాధించలేదు. సెనేటర్ మోర్స్ అన్నారు.

"చైనా సైనిక స్థావరాలను ధ్వంసం చేయగలం. నగరాలు కాల్చివేయడం చేయగలం. లక్షలాది సైన్యాన్ని హతం చేయగలం. కాని మన సైన్యాలు వియత్నామ్‌లో అనుసరిస్తున్న వ్యవస్థలకు నిలువజాలవు దుర్గం" అన్నారు.

సైనిక రీత్యా అమెరికా ప్రభావాన్ని కుంటుపరచలేదు అన్నారు.

భారత్ పట్ల సరిహద్దు గాంధి అవ్యాజ ప్రేమ

మోరా, జనవరి 2

భారతదేశపు ఆహ్వానించితే సరిహద్దుగాంధి అబ్దుల్ గఫార్‌ఖాన్ భారతదేశం వచ్చి స్థిరపడటానికి సుముఖంగా వున్నారని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అన్నారు

సరిహద్దు గాంధీని బలవంతపు అఖిల భారత అధ్యక్షుడు శ్రీ రామ్ అధ్యక్షుడు.

భారత దేశం తన జన్మభూమి అనే సరిహద్దు గాంధి భావిస్తున్నారు శ్రీ రామ్ అన్నారు.

నెహ్రూ మరణానంతరం భారత దేశ నాయకత్వం నుండి తన కెటువంటి సహకారం సహకారాలు రాకపోవటం వల్ల, గఫార్‌ఖాన్ నిస్పృహ చెందుతున్నారని అన్నారు.

బైతాయింపు సమ్మె నిర్ణయం

పెర్కులి సమితి ప్రాథమిక ఉపాధ్యాయ యూనియన్ చే

పెర్కులి, జనవరి 2

పెర్కులి సమితి ప్రాథమికోపాధ్యాయుల యూనియన్ డిసెంబరు 31 న సమావేశమయింది. సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

జిల్లాసంఘం కార్యదర్శి శ్రీ పి. నాగభూషణరావు ప్రసంగించారు.

గతమూడునూరాల వేతనాల చెల్లింపు, సర్వీసును సంబంధించిన సమస్యలకు పరిష్కారాన్ని చూపించకపోవటం పక్షంలో జనవరి 8 నుండి బైతాయింపు సమ్మె జరపాలని యూనియన్ తీర్మానించింది.

జనవరి 3 న ప్రధాని ఎదుట ప్రదర్శనలు

వారణాసిలో యస్. యస్. పి. నాయకత్వాన

గయ, జనవరి 1

జనవరి 3 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వారణాసి రానున్నందుకుగా ఆమె పర్యటనకు అడ్డుకలిగా సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు రాజ్‌నారాయణ్, శ్రీయుత నరేంద్రదేవ్ యూనియన్ ప్రదర్శన జరగనున్నది.

భాషా సమస్యపై కేంద్ర వైఖరిని నిరసనగా ఈ ప్రదర్శనలు యేర్పాటుచేయ బడుతున్నాయని యస్. యస్. పి. ఉత్తర ప్రదేశ్‌కాల అధ్యక్షులు శ్రీ అచ్యుత్‌సింగ్ జోషియా పత్రికా విలేకరులకు తెలిపారు.

వారణాసిలో జరగనున్న భారత విజ్ఞాన శాస్త్ర మహాసభలను ప్రారంభించడానికి ప్రధాని రానున్నారు. (యు ఎన్.ఐ)

పశ్చిమ దేశాలచే దిగుమతి సుంకాలు తగ్గింపు

జూన్‌లో కుదిరిన టారిఫ్ ఒప్పందం మొదటి దశ అమలుకు నిర్ణయం

జెనీవా, జనవరి 2

గత జూన్‌లో జరిగిన టారిఫ్ ఒప్పందం ప్రకారం అమెరికా, మరికొన్ని పశ్చిమదేశాలు పలు పారిశ్రామిక ఉత్పత్తులమీద వ్యవసాయ వస్తువులమీద, దిగుమతి సుంకాలను తగ్గించాయి

కేకాలం మేరకు దిగుమతి సుంకాలు తగ్గించాలని ఆ ఒప్పందం సందర్భంగా నిర్ణయం జరిగింది.

మొదటిదశగా ఇప్పుడు కెనడా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆస్ట్రియా స్విట్జర్లాండ్ దేశాలు. ఇంతవరకు అమలులోవున్న దిగుమతి సుంకాలలో 20 శాతం తగ్గిస్తాయి

బ్రిటన్, మార్కు యూరప్ కామన్ మార్కెట్ దేశాలు జపాన్, నార్వే మరికొన్ని దేశాలు వచ్చే జూలైనుంచి దిగుమతి సుంకాల్లో అయిదింట రెండు వంతులు తగ్గిస్తాయి.

ఈ రాయితీల కారణంగా పశ్చిమదేశాల పోటీ అభివృద్ధిఅయిన దేశాలకు ప్రధాన మార్కెట్‌లో గణనీయంగా ఎదురు కావచ్చు నని పశ్చిమ యూరప్‌దేశాలు అభిప్రాయపడుతున్నాయ

విశాలాంధ్ర

జనసంఘం

క్రొలికటలో ముగిసిన జనసంఘ మహాసభలలో గుర్తించ వలసినవి మూడే అంశాలు

వియత్నాంలో అమెరికా దురాక్రమణను బలపరుస్తూ ఒక ప్రతినిధి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ తిరస్కరించింది. హిందీని నిర్బంధంగా బోధించరాదని, హిందీ ప్రాంత ప్రజలు సైతం ఒక దక్షిణాది భాషను కేంద్ర సర్వీసులలో ప్రవేశించిన మీదట నేర్చుకోవాలని తీర్మానించింది ప్రభుత్వం ఏ ఒక్క రాజకీయపార్టీని మార్క్సిస్టుపార్టీతో సహా విశేషించరాదని నూతన అధ్యక్షులు దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రకటించారు

కాంగ్రెసు వ్యతిరేక ప్రజాపెల్లుబడిలో గెలిచి, కొన్ని రాష్ట్రాలలో మిశ్రమ ప్రభుత్వాలలో పాల్గొంటున్నందున, ఉత్తర దక్షిణ రాష్ట్రాలన్నిటిలోనూ ఒక రాజకీయ పార్టీగా విస్తరించవలెననే లక్ష్యం ఉన్నందున, ప్రతిపక్షపార్టీలపై కాంగ్రెసుచేస్తున్నదాడిలో ప్రజాతంత్ర వ్యతిరేక లక్షణాలున్నవనే ప్రజాభిప్రాయాన్ని మన్నించకతప్పనందున జనసంఘం చేసిన తీర్మానాలివి

ఆ మేరకు మూడు అంశాలు గుర్తించదగినవే ప్రజాపునాదిని పంపాదించుకో యత్నించే పార్టీ, దాని నాయకత్వం ఎంత అభివృద్ధి విరోధకమైనప్పటికీ, ఈ విధమైనవైఖరిని ప్రదర్శించవలసి ఉంటుంది.

కాగా, అతి ముఖ్యమైన జాతీయ, అంతర్జాతీయ సమస్యలపైన ఆమోదించిన తీర్మానాలలో గుత్తవర్గాల పట్ల తనకుగల ప్రేమాభిమానాలను జనసంఘ నాయకత్వం నిరూపించుకున్నది.

రాజభరణాలు రద్దుచేయరాదు బ్యాంకుల జాతీయకరణకూడదు. సామాజిక కంట్రోలు పనికిరాదు భిన్న, తాలాపై విచారణ కమిషన్ తతంగం పనికిరాదు. అందరి పెట్టుబడిదారులకు వలెనే వారికీ అన్ని సౌకర్యాలూ కలిగించాలి.

భూసంస్కరణలు పనికి రావు. గుత్త ధాన్యసేకరణ కూడదు ఇవి ఏవీ చేయకుండానే ఆహార ధాన్యాలను మాత్రం సరైన ధరలకు అందించాలట. ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యం ఇవ్వాలనికూడా తీర్మానించింది.

పట్టణ పేద, మధ్యతరగతి ప్రజల తక్షణ కోర్కెలపట్ల సానుభూతిని ప్రదర్శిస్తున్న జనసంఘం, ఆ కోర్కెలు నెరవేరాలంటే తప్పనిసరిగా తీసుకోవలసిన గుత్త వ్యతిరేక చర్యలను మాత్రం వ్యతిరేకిస్తున్నది. కుండలో బువ్వతరగ కూడదు కుర్రవాడి ఆకలి మాత్రం తీరాలంటే ఎలా తీరుతుంది? జనసంఘ అనుయాయులు ఆలోచించవలసిన ప్రశ్న ఇది

షేక్ అబ్దుల్లాను విడుదలచేయరాదు, తైవాన్‌ను గుర్తించాలి; వియత్నాంలో అమెరికా దురాక్రమణ యుద్ధం సమర్థనీయం. భారత దేశం కూడా అణుబాంబు తయారుచేయాలి, మొదలైన సాంప్రదాయకమైన తమ రాజకీయ విధానమంతా రాజకీయ తీర్మానంలో చొప్పించారు.

అంతేకాదు భాషా సమస్యపై తీర్మాన రూపంలో సామరస్య ధోరణి ప్రదర్శించినప్పటికీ ఆచరణలో బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో హిందీ భాషోన్మాద చర్యలకు, మతోన్మాద చర్యలకు జనసంఘం ప్రోత్సాహమిస్తున్న విషయం మరచిపోరాదు. ముఖ్యంగా బీహార్, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలలో భాగస్వామిగా వుంటూ అంగీకృత ఐక్యసంఘటనా కార్యక్రమాన్ని అమలుజరపడంలో అడ్డుపడుతున్న జనసంఘంయొక్క ప్రత్యక్ష రాజకీయ ఆచరణ ఆ రాష్ట్రాలలో ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆటంకకరంగా వుంది.

ఐక్యసంఘటన మంత్రివర్గాలను కొనసాగించాలని జనసంఘం తీర్మానించినంత మాత్రాన చాలదు. ఆ మంత్రివర్గాలు కనీస కార్యక్రమాలను అమలు జరిపినపుడే ప్రజానీకం పెట్టుకున్న ఆశలను అవి నెరవేర్చగలవు అందుకు జనసంఘం వైఖరే ఆటంకంగాఉన్నది.

అత్యవసర పరిస్థితి రద్దు

జనవరి 10 వ తేదీనుండి అత్యవసర పరిస్థితి రద్దవుతుంది

1962 అక్టోబరు 22 న. చైనాదాడి సందర్భంలో ఈ పరిస్థితి ప్రకటించ బడ్డది చైనాదాడి రెండువారాల్లోనే ముగిసినా, అత్యవసర పరిస్థితి మాత్రం అయిదేండ్లు కొనసాగింది ఈ కాలంలో, ఈ పరిస్థితిని ఉపయోగించుకొని, ప్రభుత్వం అనేక ప్రజావ్యతిరేక చర్యలను చేపట్టింది. బంగారం కంట్రోలు నిబంధనల అర్థినెన్సు మొదలుకొని ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను ఏండ్ల తరబడి నిర్బంధంలో ఉంచటం వరకూ కొనసాగాయి

ఒకచేత్తో అత్యవసర పరిస్థితి రద్దుచేస్తూనే, మరొకచేత్తో, చట్ట వ్యతిరేక నిరోధక చర్యల బిల్లును, ప్రభుత్వంచేత దరించింది. దేశరక్షణ నిబంధనలుండనే ఉన్నాయి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం, అవినీతి రహస్యాల చట్టం, ఉన్నాయి. ఇవిగాక, అర్థ నైతిక స్వభావంగల రిజర్వ్ పోలీసు బలగాన్ని, సరిహద్దు రక్షక దళాన్ని ఏర్పరచింది, త్వరలో కార్మికుల సమ్మెలను అణచివేసేందుకుగాను పారిశ్రామిక రక్షకదళాన్ని ఏర్పరచనున్నది ఇన్ని అధికారాలు చేజిక్కించుకున్నందుకనే అత్యవసర పరిస్థితి రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది.

కనుక అత్యవసర పరిస్థితి రద్దువలన ప్రజాతంత్ర ఉద్యమానికి ఒరిగేదేమీ లేదు.

బెంగాల్లో 16 వేల మంది రాజకీయ నిర్బంధితులు జైళ్ళలో మగ్గుతున్నారు. పోలీసుల నైతిక స్థైర్య విహారంతో బెంగాల్ జీవితం జీవితమైపోయింది ఉత్పాదత్తువంటి ప్రముఖ కళాకారుని దేశ రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వం నిర్బంధించింది వారిని విడుదల చేయవలసిందిగా చేసిన అభ్యర్థనను కీలుబొమ్మ ఘోషతిరస్కరించాడు

చట్ట వ్యతిరేక చర్యల నిరోధకబిల్లు, దేశరక్షణ నిబంధనలుకూడ రద్దయి. బెంగాల్లో నిర్బంధితులందరూ విడుదలై మధ్యంతర ఎన్నికలకు కేంద్రం సమ్మతించినప్పుడే తిరిగి ప్రజాస్వామ్యవాయువు దేశంలో వీచినట్లు ఎంచవచ్చు. అంతకుమునుపు అరకొర చర్యలేవీ, సమస్యను పరిష్కరించలేవు.

కె.సి. కెనాల్ ప్రాంత భూములపై అభివృద్ధి పన్ను రద్దుకు డిమాండ్

కడప జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ తీర్మానం

కడపజిల్లా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ డిసెంబరు 24, 25, 26 తేదీల్లో ప్రొద్దుటూరు పట్టణంలో అత్యంత ఉత్సాహ వాతావరణంలో జరిగింది.

24 వ తేదీ సాయంత్రం 5 గంటలకు మహాసభ అంగరంగ అలంకరించబడిన శ్రీ కొప్పరపు సుబ్బయ్య మెమోరియల్ హాలులో ప్రారంభమైంది.

కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి జండా ప్రతిష్ఠాపన చేశారు. ఎర్ర జెండా ప్రామాణ్యతను వివరిస్తూ శ్రీ ఈశ్వరరెడ్డి మానవ జాతిలో మూడవభాగం యీజండాచీకన కాంతి, సౌభాగ్యాలతో విలసిల్లుతున్నదన్నారు. ఈ జండా నీడనే మిగతా ప్రపంచమంతా సోషలిజం నిర్మించడానికి ఆహారహం కృషి చేయడానికి పార్టీ సభ్యులు ముందు ఉత్సాహంతో ముందుకు రావాలని పురోగమించారు. కడప జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంతో గత 25 ఏండ్లుగా ఎంతమంది పార్టీ సభ్యులు నాయకులున్నిత్యాగాలుచేసినదీ శ్రీ ఈశ్వరరెడ్డి ఉద్వేకరంగా అభివర్ణించారు. ఎర్రజండా కంకణాలు వర్షిల్లాలి అంటూ తన ఉపన్యాసం ముగించారు.

తర్వాత ప్రతినిధుల సభ ప్రారంభమైంది. మహాసభ నిర్వహణకై క్రియాకులు ఎన్. కొండయ్య, పి. లక్ష్మీరెడ్డి, ఆర్. రామచంద్రారెడ్డి గారలతో అధ్యక్షవర్గం ఎన్నికైంది. క్రియాకులు జి. ఈశ్వరరెడ్డి, ఎన్. శివరామిరెడ్డి, గజల మల్లారెడ్డి, జె. వెంకట రామిరెడ్డిగారలతో సారధ్య సంఘం ఎన్నికైయింది.

కిర్తిశేషులు ధోరే, బోగ్గియాట్టి, గవేరా, విప్లవాత్మ, విప్లవాదేవి, డా. రామచంద్రారెడ్డి, కె. యల్. నరసింహం, రామచంద్రహర లోహియాలకు నివాళి అర్పించారు. రాష్ట్రపార్టీ మొదటి మహాసభ ప్రతినిధులు రెండు నిముషాలపాటు లేచి నిలబడి మౌనం పాటించారు.

తర్వాత మహాసభ ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ బి. సుబ్బారెడ్డి జిల్లాలో అన్ని తాలూకాలనుండి వచ్చిన పీసీక ప్రజల అశేష్టాంతి. కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులకు స్వాగతం పలికారు. సాహిత్యాభిమానులు, కళలకూ ప్రజాస్వామిక ఉద్యమానికి జిల్లాలో కేంద్రమైన ప్రొద్దుటూరు పట్టణంలో మొదటిసారిగా జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభను జరుపుకొంటున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

మహాసభకు ప్రత్యేకంగా వచ్చిన రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పిల్లలమరి వెంకటేశ్వర్లు ప్రతినిధులకు ఉత్తేజకరమైన సందేశం యిచ్చారు.

25 వ తేదీ ఉదయం 9 గంటలనుండి 12 వరకు భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్య నారాయణ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపైన సుదీర్ఘమైన రాజకీయరిపోర్టు యిచ్చారు. సవివరమైన, సుభద్రగ్రాహ్యమైన శ్రీ తమ్మారెడ్డి రిపోర్టు ప్రతినిధులందరినీ బాగా ఉత్తేజపరచింది. ఆయన కడపజిల్లా కమ్యూనిస్టు ఉద్యమం లో వచ్చిన కదలికను హర్షిస్తూ దాన్ని ఇంకా ముందుకు తీసుకోవలసిన అనేక విశ్లేషణాత్మక సూచనలు చేశారు.

శ్రీ జె. వెంకటరామిరెడ్డిజిల్లా పార్టీనిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికను చదివిస్తూ ఆయన పార్టీలో వచ్చిన నూతన కదలికను గురించి, అవకాశాలనుగురించి చెప్పారు. జిల్లాలో పార్టీ సభ్యత్వం 300 నుండి 700 కు పెరిగింది. 20 గ్రామాలనుండి 70 బ్రాంచీలయినవి చెప్పారు. పార్టీ సభ్యుల్లో వున్న నిస్తేజతను తొలగించుకొని ఉత్సాహంతో చేపట్టవలసిన గుణుపర కార్యక్రమాన్ని నివేదికలో నిర్వచించారు. రాబోయే సంవత్సరానికి జిల్లాపార్టీ కార్యక్రమాలకై జిల్లా మొత్తంమీద 15 వేల రూపాయల నిధిని సేకరించటానికి కార్యక్రమం చేసుకోవాలని చెప్పారు. వేసవిలో పార్టీనిధి వసూళ్లు, రాజకీయ పాఠశాలల నిర్వహణ, రైతు వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించడంపైన జిల్లా పార్టీశాఖలు కేంద్రీకరించాలని చెప్పారు.

కడపజిల్లా ఆర్థిక, రాజకీయ పరిస్థితులపైన శ్రీ ఎన్. శివరామిరెడ్డి నివేదికను ప్రవేశపెట్టారు.

జిల్లాలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలపైన శ్రీ సి. చంద్రశేఖరరెడ్డి పార్టీ, ప్రజా సంఘాల కార్యకలాపాలపైన శ్రీ జె. వెంకట రామిరెడ్డి నివేదికలు ప్రవేశపెట్టినారు.

అనేకమంది ప్రతినిధులు చర్చల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పార్టీ నిధి వసూళ్ళు

జిల్లా పార్టీ తన వర్గీకరణలో ఒక మంచి పనిచేసుకున్న ఉత్సాహకర వాతావరణంలో మహాసభకు వచ్చిన ప్రతినిధులు జాగ్రత్తలతో పార్టీ నిధికి విరాళాలివ్వాలని శ్రీ తమ్మారెడ్డి ప్రతినిధులను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తిని పురస్కరించుకొని మహాసభ ప్రతినిధుల్లో మొత్తం 61 మంది ఒక్కొక్కరే వేసికనకనవచ్చిన కరెన్సీ నోట్లను తమ విరాళాలను ప్రకటించారు. 5 రూపాయలు మొదలుకొని రు. 516 వరకువచ్చిన వాగ్దానాలు మొత్తం రు. 4676లు అయింది. అంటే సంవత్సరంపొడవునా జిల్లా పార్టీ వసూలుచేయవలసినసొమ్ములో నాల్గవ భాగం ఒక్క గంటలో మహాసభలోనే పూర్తయింది. విరాళాలను ప్రకటించడంలో ప్రతినిధులు చూపిన ఉత్సాహం కడపజిల్లా కమ్యూనిస్టుపార్టీ శ్రద్ధాగా సాంత్వనాలను మళ్ళీ గుర్తుకు తెచ్చింది.

తీర్మానాలు

మహాసభలో సభ్యుడు బెంగాల్‌లో అరెస్టయిన కమ్యూనిస్టుప్రభుత్వాన్ని విరమింపజేయడం రద్దుచేసిన కేంద్ర కాంగ్రెసు నాయకత్వ చర్యను ఖండిస్తూ, బంజరుభూములకు పట్టాలు ఇవ్వడంలోజరుగుతున్న అవకతవకలను ఖండిస్తూ తీర్మానించారు. కె. సి. కెనాల్ ప్రాంతపు భూములపై పేరిన అభివృద్ధి పన్ను రద్దుచేయాలని, కె. సి. కెనాల్ ప్రాంతంలో ఇంకా లోకలైజేషన్ కాని భూములను వెంటనే లోకలైజేషన్ చేయాలని, పులివెందుల కాలువ పని వెంటనే చేపట్టి పూర్తిచేయాలని, మైలవరం ప్రాజెక్టుపని మూలవరకుండా సర్వనాశనమే కొనసాగడానికి తగు విధుల వెంటనే తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదించబడినాయి. కిష్టపోతున్న ఆహార సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరించాలని, రాష్ట్ర ఎన్. జి. వోలకు న్యాయం కలుగచేయాలని, చేనేత కార్మికుల దుస్థితిని తొలగించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా తీర్మానించారు. రాజంపేట తాలూకాలో తొగుమపేట ప్రాజెక్టును, బద్వేలు తాలూకాలో తమిళ వాగు ప్రాజెక్టును నిర్మించాలని తీర్మానించారు.

నూతన కమిటీ ఎన్నికలు

40 మంది సభ్యులతో జిల్లా పార్టీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ జె. వెంకటరామిరెడ్డి కార్యదర్శిగా 13 మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గంలో శ్రీ గజ్జల మల్లారెడ్డి, వై. ఈశ్వరరెడ్డి, యస్. శివరామిరెడ్డి, రాతమల్లు రామచంద్రారెడ్డి, బి. సుబ్బారెడ్డి, చిన్న ఆర్. వెంకటరెడ్డి, జి. సి. వెంకటరెడ్డి, పి. మద్దులేటిరెడ్డి, నూకల కొండయ్య, జి. అబ్దుల్ కాదర్, పి. లక్ష్మీరెడ్డి జె. సుబ్బన్నగారులు ఉన్నారు. రాష్ట్ర పార్టీ మహాసభకు జిల్లా తరపున 16 మంది ప్రతినిధులుమరియు ఎన్నుకున్నారు.

మహాసభ ప్రతినిధులు

మహాసభకు జిల్లాలోని 8 తాలూకాల నుండి మొత్తం 105 మంది ప్రతినిధులు హాజరైనారు. వీరిలో 5 గురు మహిళలు కూడ వున్నారు. మొత్తం ప్రతినిధుల్లో 1962 కు పూర్వం చేసినవారు 27 మంది వున్నారు. 35 మంది వ్యవసాయ కార్మికులు, హైస్కూలు, కాలేజీ విద్య నున్నవారు 27 మందివున్నారు హాజరైన ప్రతినిధుల్లో 20 35 సంవత్సరాలమధ్యనున్న వారు 46 మంది 35-50 సంవత్సరాల మధ్యనున్న వారు 50 మంది వున్నారు. జైలు జీవితం గడిపినవారు 21 మంది, రహస్య జీవితం గడిపినవారు 17 మంది వున్నారు. వందాయితీలలో సభ్యులుగా వున్నవారు 12 మంది.

ఉత్తేజకరమైన బహిరంగసభ

మహాసభ అనంతరం 26 వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ కొప్పరపు సుబ్బయ్య మెమోరియల్ హాలుముందు పెద్ద బహిరంగ సభ జరిగింది. జిల్లాలోని ప్రముఖ సభకు వచ్చిన ప్రతినిధులందరూ సభలో పాల్గొనడానికి తగిన విధుల వెంటనే తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదించబడినాయి. కిష్టపోతున్న ఆహార సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరించాలని, రాష్ట్ర ఎన్. జి. వోలకు న్యాయం కలుగచేయాలని, చేనేత కార్మికుల దుస్థితిని తొలగించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా తీర్మానించారు. రాజంపేట తాలూకాలో తొగుమపేట ప్రాజెక్టును, బద్వేలు తాలూకాలో తమిళ వాగు ప్రాజెక్టును నిర్మించాలని తీర్మానించారు.

కె సి కెనాల్ ప్రాంతం భూములపై విధించిన అభివృద్ధి పన్నురద్దుచేయాలని, కెనాల్ ప్రాంతంలో ఇంకా లోకలైజేషన్ కాని భూములను వెంటనే లోకలైజేషన్ చేయాలని, పులివెందుల కాలువ పని వెంటనే చేపట్టి పూర్తిచేయాలని, మైలవరం ప్రాజెక్టుపని మూలవరకుండా సర్వనాశనమే కొనసాగడానికి తగు విధుల వెంటనే తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదించబడినాయి. కిష్టపోతున్న ఆహార సమస్యను చిత్తశుద్ధితో పరిష్కరించాలని, రాష్ట్ర ఎన్. జి. వోలకు న్యాయం కలుగచేయాలని, చేనేత కార్మికుల దుస్థితిని తొలగించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా తీర్మానించారు. రాజంపేట తాలూకాలో తొగుమపేట ప్రాజెక్టును, బద్వేలు తాలూకాలో తమిళ వాగు ప్రాజెక్టును నిర్మించాలని తీర్మానించారు.

భీమునిపట్నం తాలూకా కమ్యూనిస్టు మహాసభ

చిట్టివలస, జనవరి 1

విశాఖ జిల్లా భీమునిపట్నం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ 27.12.67 తేదీన జరిగింది. జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు గూర్చి, విశాఖ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పై. విజయభాస్కర్ రిపోర్టు యిచ్చారు. మహాసభకు 75 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 21 మంది సభ్యులతో నూతన తాలూకా కమిటి ఎన్నుకున్నారు. కార్యవర్గంగా 7 గురు ఎన్నుకోవడమైనది తాలూకా కమిటి కార్యదర్శిగా శ్రీ గుజ్జా రామినాయుడు ఏకగ్రీవంగా ఎన్నుకయారు.

ఈ నెలలో జరగబోయే విశాఖ జిల్లా మహాసభకు ప్రతినిధులుగా 20 మందిని ఎన్నుకోవడమైనది.

తెలుగు లెంక 67 జన్మదినోత్సవం

నర్సాపురపేట జనవరి 1

తెలుగు లెంక శ్రీ తుమ్మల సీతారామమూర్తిచౌదరి 67 వ జన్మదినోత్సవ సభ ఈనెల 25 న ఇక్కడ శ్రీ వెంకటేశ్వర ట్యుటోరియల్ కళాశాల ఆవరణలో జరిగింది.

ఈ సభకు స్థానిక కళాశాల హిందీ ఆచార్యులు శ్రీ టి. ఎ. రమణారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కన్నెకంటివీరరాఘవాచార్యులు, మద్దుంపల్లి సత్యనారాయణరావు, కేసానపల్లి లక్ష్మణకవి, వారణాసి వెంకటేశ్వర్లు ఓగేటి పట్టపతి తొన్నభట్ల వీరభద్రయ్య, యం. హనుమంతరావు, చిట్టిపోలు కృష్ణమూర్తి, విద్వాన్ బి. ఏలియా, కాకరపర్తి వెంకటకర్మ, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పాముల కోటయ్య, ఉప్పల నాగయ్య, కన్నెగంటి చినలింగాచార్యులు మున్నగు కవి పండితులు ఈ సభలో పాల్గొన్నారు.

ఈ సభా కార్యక్రమంలో పాల్గొన్న కవి పండితులకు వెంకటేశ్వర ట్యుటోరియల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. వెంకటేశ్వరరావు దుశ్శాలువలను బహూకరించారు

ఈ సందర్భంగా జరిపిన బహిరంగ సభకు డా॥ కె. వరాహరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పెద్ది సత్యనారాయణ నాగళ్ళ గురుప్రసాదరావు పి. వేమారెడ్డి, గద్దె వీరరాఘవయ్య సభ్యులు కవితా పాఠాలను గురించి ప్రసంగించారు.

అత్యవసర పరిస్థితి రద్దు

జనవరి 10 వ తేదీనుండి అత్యవసర పరిస్థితి రద్దవుతుంది

1962 అక్టోబరు 22 న. చైనాదాడి సందర్భంలో ఈ పరిస్థితి ప్రకటించ బడ్డది చైనాదాడి రెండువారాల్లోనే ముగిసినా, అత్యవసర పరిస్థితి మాత్రం అయిదేండ్లు కొనసాగింది ఈ కాలంలో, ఈ పరిస్థితిని ఉపయోగించుకొని, ప్రభుత్వం అనేక ప్రజావ్యతిరేక చర్యలను చేపట్టింది. బంగారం కంట్రోలు నిబంధనల అర్డినెన్సు మొదలుకొని ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను ఏండ్ల తరబడి నిర్బంధంలో ఉంచటం వరకూ కొనసాగాయి

ఒకచేత్తో అత్యవసర పరిస్థితి రద్దుచేస్తూనే, మరొకచేత్తో, చట్ట వ్యతిరేక నిరోధక చర్యల బిల్లును, ప్రభుత్వంచేత దరించింది. దేశరక్షణ నిబంధనలుండనే ఉన్నాయి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం, అవినీతి రహస్యాల చట్టం, ఉన్నాయి. ఇవిగాక, అర్థ నైతిక స్వభావంగల రిజర్వ్ పోలీసు బలగాన్ని, సరిహద్దు రక్షక దళాన్ని ఏర్పరచింది, త్వరలో కార్మికుల సమ్మెలను అణచివేసేందుకుగాను పారిశ్రామిక రక్షకదళాన్ని ఏర్పరచనున్నది ఇన్ని అధికారాలు చేజిక్కించుకున్నందుకనే అత్యవసర పరిస్థితి రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నది.

కనుక అత్యవసర పరిస్థితి రద్దువలన ప్రజాతంత్ర ఉద్యమానికి ఒరిగేదేమీ లేదు.

బెంగాల్లో 16 వేల మంది రాజకీయ నిర్బంధితులు జైళ్ళలో మగ్గుతున్నారు. పోలీసుల నైతిక స్థైర్య విహారంతో బెంగాల్ జీవితం జీవితమైపోయింది ఉత్పాదత్తువంటి ప్రముఖ కళాకారుని దేశ రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వం నిర్బంధించింది వారిని విడుదల చేయవలసిందిగా చేసిన అభ్యర్థనను కీలుబొమ్మ ఘోషతిరస్కరించాడు

చట్ట వ్యతిరేక చర్యల నిరోధకబిల్లు, దేశరక్షణ నిబంధనలుకూడ రద్దయి. బెంగాల్లో నిర్బంధితులందరూ విడుదలై మధ్యంతర ఎన్నికలకు కేంద్రం సమ్మతించినప్పుడే తిరిగి ప్రజాస్వామ్యవాయువు దేశంలో వీచినట్లు ఎంచవచ్చు. అంతకుమునుపు అరకొర చర్యలేవీ, సమస్యను పరిష్కరించలేవు.

పెండ్యాల పంపింగ్ స్కీము క్రింద నీటి సరఫరా

రాష్ట్రగవర్నమెంట్ మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు జనవరి 1

పెండ్యాల పంపింగ్ స్కీము క్రింద ఆయకట్టు పైర్లకు ఫిబ్రవరి నెలాఖరు వరకూ నీటిని సరఫరా చేయాలని రైతుసంఘ నాయకులు ఇటీవల రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖామాత్యులైన, కిరంసిద్ధారెడ్డిని, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి పై. వి కృష్ణారావు వి. గోపి రైతుసంఘ అధ్యక్షులు యిందు కూరి సుబ్బరాజు కోపూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి చేకూరి భద్రిరాజుగార్లు కలసుకొని పెండ్యాల పంపింగ్‌స్కీమ్ ఆయకట్టుకు చెందిన, పిరిపెనర, అరటి, తెనుగు వగైరా సస్యములకు, ఫిబ్రవరి నెలాఖరు వరకు నీరు సప్లయి చేయాలని కోరుతూ మెమోరాండం సమర్పించి యున్నారు.

గోదావరి ఆనకట్టపై నీరు పారుదల అత్యంతవరకు నీరు సప్లయి చేయాలియని యిందుకయ్యే కరెంటు ఛార్జీలు రైతాంగం భరించునని, 10 రోజుల కొకదఫా ఒక తడి నీరు అందజేయాలని మెమోరాండంలో కోరబడింది.

రాయలసీమవర్గం చెప్పిన విషయాలు సావధానంగా మంత్రిగారు విని, గోదావరి ఆనకట్టపై నీరు నాయదల అత్యంతవరకు సదరు ఆయకట్టుకు నీరు సప్లయిచేసే పద్ధతిని తీసుకోవాలని యిందు కు సంబంధించిన పథకాన్ని అధికారులకు ఆదేశాలు యిచ్చి యున్నారు.

నర్సాపురంలో మశూచి

నర్సాపురం, డిసెంబరు 28

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం పట్టణంలో మశూచివ్యాధి వున్నది. నర్సాపురం గవర్నమెంటు హాస్పటల్‌లో మశూచి రోగులకు చికిత్స జరుగుతున్నది.

వ్యాధి నిరోధక చర్యలు ముమ్మరంగా హెల్త్ అధికారులు ప్రారంభించారు. మనుకూలా టీకాలు వేస్తున్నారు. మరూరు 15 రోజుల క్రితం గుంటూరు నర్సాపురం రైలులో ఇద్దరు మశూచి రోగులు వచ్చి నర్సాపురం గవర్నమెంటు హాస్పటల్‌లో చేరారు. వట్టిణంలో ఈ వ్యాధి ప్రవేశించడానికి ఇదే కారణమని తెలుస్తున్నది. పరిస్థితి అదుపులో వున్నదని అధికారులు అంటున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో తీవ్రకాటకం

కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లా కమ్యూనిస్టు సమితి డిమాండ్

శ్రీకాకుళం, డిసెంబరు 31

శ్రీకాకుళం జిల్లా వెనుకబడ్డ అటవీ ప్రాంతంతోసహా సంబంధిత పాడైన పంటలు, జిల్లాలో పంటలు పోయిన ప్రాంతాలన్నింటిని ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించాలని శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం డిమాండ్ చేసింది.

ఈనెల 10 వ తేదీన శ్రీకాకుళం జిల్లా సమితి సమావేశం జరుపబడింది సమావేశానికి కామ్రేడ్ బొర్రావెంకట్రావు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని పంటలన్నిటిని పార్టీ మహాసభల కార్యక్రమం వర్తించినందున యీ క్రింది తీర్మానాలు చేయబడ్డాయి.

జిల్లాలో ఏటికొప్పాక క్రింద గూడ తక్కువట కొంతవరకు దెబ్బతిన్నది. ఇక చెరువులపై ఆధారపడిన ఎల్లం పూర్తిగానాశమైంది. మెట్ట పంటలయితే 30% మించి చేతికందలేదు రుతుపవనాలు ప్రభుత్వం జిల్లాలోఎంతమంది పోయిన ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించారని, ప్రతి గ్రామానికొక చొప్పున పెట్టిపోతేనాని, పశ్చేసే పనులు ప్రారంభించాలని, ఈ జిల్లాలో ప్రకటించటంద్వారా వ్యవసాయ కార్మికులకు పనులుదొరుకుతాయి.

ప్రభుత్వం తెచ్చిన అదనపుశిస్తు తక్కువ్ని ప్రజలు ప్రతిఘటించాలనిపిస్తే చేయబడింది.

దిండిగల్లు అల్యూమినియం కార్మిక సంఘ ఎన్నికలు

దిండిగల్లు, జనవరి 1

దిండిగల్లు అల్యూమినియం వర్కర్స్ యూనియన్ 8 వ వార్షికోత్సవం గతనెల 24 వ యూనియన్ ఆఫీసులో శ్రీ పి. గాంధి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి నివేదిక ఆమోదం అనంతరం నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ జి. గోవిందరాజులు, కార్యదర్శిగా శ్రీ దిండల రాము ఉపాధ్యక్షులుగా శ్రీ దారవి శ్రీనివాస్ కోశాధికారిగా శ్రీ యం. అప్పలరాజు, కోశాధికారిగా శ్రీ వప్పల సింహాచలం, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరుగాక మరో ఇద్దరు సభ్యులను కో ఆప్టు చేసుకోవాలని ఈ సభ తీర్మానించింది.

అల్యూమినియం పరిశ్రమలో పనిచేసే కొంతమంది కార్మికులకు బోనస్ వర్తింపచేయక పోవడం అన్యాయమని వారికి సైతం బోనస్‌ను వర్తింపచేయాలని కార్మికులకు వారికి వెంటనే కర్మాగారం వద్దనూ చేయాలని ఈ సభ మేనేజ్‌మెంటును డిమాండ్ చేసింది.

నర్సాపురం మున్సిపాలిటీ బడ్జెట్టు ఆమోదం

నర్సాపురం, డిసెంబరు 31

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం 29వ తేదీన జరిగింది.

1968-69 సంవత్సర బడ్జెటు. 1967-68 సంవత్సర రివైజ్డు బడ్జెటు మున్సిపల్ శాఖ అధికారి ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. శ్రీ తిరిగిరెడ్డి రామకృష్ణమూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు. 1968-69 సంవత్సర బడ్జెటులో ఈ దిగువ అభివృద్ధి పనులకు సంకల్పించారు.

అపీసు భవనానికి రు. 30,000 లు, రోడ్లకు రు 40,000 లు, లైట్ కాన్షింగుకు రు. 5 000 లు, యూనాని ఆసుపత్రి భవనానికి రు. 5,000 లు, మార్కెట్ బిల్డింగుకు రు. 70,000

మున్సిపాలిటీకి పాఠశాలల నిర్వహణకు అయ్యే ఆదనపుఖర్చును ప్రభుత్వం గ్రాంటుగా మంజూరుచేయాలని కోరబడింది. (పి.పి.)

తోటలు

ధాన్యపు లెవీ; ప్రభుత్వ అవకతవక విధానం

ఆర్యా!

ప్రజలకు దేశానికి అతి ప్రధానమైన సమస్య ఆహార సమస్య. కాంగ్రెసువారు 20 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న, ప్రజల జీవనానికి ప్రధానమైన

రేడియో

గురువారం జనవరి 4
శక 1889 * పుష్య 14

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 బహుదురదలు: 6.55 విరామ సంగీతం: 7.00 తె. వా: 7.15 అల్లూరి వెంకయ్య-నాదస్వరం: 7.30 సంగీత కథన - పిచ్చి యర్లకు: 7.45 సుబ్బ సంగీత్: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము. 1.00 అల్లూరి వెంకయ్య - నాదస్వరం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 గ్రామలక్ష్మి: 6.30 చిత్ర తరంగిణి: 7.00 తె. వా: 7.15 వంట ఏమిటి: 7.45 రాగం, తానం, పల్లవి: 8.30 న్యూస్ రీల్: 8.40 గానమధు: 9.00 అం. వా: 9.10 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లం: 10.00 వన్నాలాల్ మోష్ - వేణువు: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

495.4 మీ. (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.30 వందేమాతరం-సుంగళ ధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 విజయవాణివలె: 7.30 వి. రిలే: 7.45 సూక్తిముక్తావళి: 7.50 బహుదురదలు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 దీపక్‌రావ్ కీర్తనలు: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన - సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. (ఉర్దూ హైదరాబాద్ - కడపటి మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామలక్ష్మి-క్రోడుకోరినపాట. ఇళైయర్జనీపు ప్రవచనం: 7.00 తె. వా: 7.15 తెలుగు బాట: 7.30 లలిత సంగీతం: 7.45 రాగం, తానం, పల్లవి: 8.30 న్యూస్ రీల్: 8.40 లలిత సంగీతం: 9.00 అం. వా: 9.10 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.00 గానసుధ: 10.30 అం. వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు శనివారములు మాత్రం సాయం 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలోసైకిళ్లు)

సాయం 5.55 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

263 మీ (1060 కిలోసైకిళ్లు)

మధ్యాహ్నం: 2.00 దమన్ లాల్ - మెండోలిన్: 2.10 అం. వా: 2.20 వినాయక రావు పట్వర్ధన్: 2.30 అలీ అక్బర్‌ఖాన్ - సరోద్: 2.50 సుగంధ సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 తెలుగు కాపీ హాస్యతత్రవర్తి తెనాలి రామ. ప్రసంగం: 8.15 చిత్రమంజరి 8.45 శ్రీమతి హుస్సేన్‌ఖాన్ - సారంగి 9.00 ఘజల్ - గీత్: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూ కార్యక్రమం: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసైకిళ్లు)

ఉదయం: 6.57 వందేమాతరం. సుంగళ ధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి: 7.30 పి. ఎస్. గోవిందస్వామి పిళ్లై - నాదస్వరం: 8.00 అం. వా: 8.15 సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

సాయం 5.30 నుండి 6.05 వరకు
60.98 మీటర్లపై గూడా

సాయంత్రము: 6.30 హాస్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ కెయిడిగీత్: 6.30 మహిళా మండలి - శ్రీల కార్యక్రమం: 7.00 తె. వా: 7.15 అంజలి: 7.30 చిత్ర గానం: 8.00 పి. ఎస్. వెంకటరాం-గాత్రం: 8.30 న్యూస్ రీల్: 8.45 వాద్య సంగీతం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ఆంగ్లమున: 10.00 వడవళని ఆయుముగ ఓదువార్ - భక్తి గీతాలు: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

---

20 అడుగుల ఎత్తుపున్న తన ఇంటి డాబాపైనుండి దుమెస్టుపాలయిన వాస్తవ్యుడు షేక్ దావుద్ గత గురువారంనాడు మద్రాసులో మరణించాడు.

* * *

1967 ఏప్రిల్ నుండి 1968 జనవరివరకు ఉపాధ్యాయుల జీతాలలోగల అన్ని ఇక్కట్లూ వెంటనే పరిష్కరించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అన్ని జిల్లాపరిషత్తులకు, సంచాయితీ సమితులకు ఉత్తర్వులు జారీ చేసింది.

దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్

సమైక్య పోరాటానికి గిద్దలూరు సభలో గుజ్జుల యల్లమందారెడ్డి విజ్ఞప్తి

గిద్దలూరు, డిసెంబరు 26

గత 20 సంవత్సరాలుగా మన దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ అప్పులభారంతో దేశాన్ని దివాళాతీయించింది నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయి నందుకుంది ప్రజా వ్యతిరేక విధానాలను చేపట్టడంలో అగ్రతాంబూలం పుచ్చుకున్న కాంగ్రెస్‌ను సమైక్యంగా ప్రతిఘటించాలని నేడు ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి ఉద్ఘాటించారు.

కర్నూలు జిల్లాగిద్దలూరు పట్టణంలో ఈ నెల 26 వతేదీన, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన గొప్పబహిరంగ సభజరిగింది సభకు సుమారు 2000 మంది ప్రజలు హాజరైనారు. గిద్దలూరు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. సంజీవరాయుడు సభకు అధ్యక్షం వహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి, 23, 24, 25, తేదీలలో మార్కాపురం పట్టణంలో జరిగిన జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భములో గిద్దలూరు తాలూకాలో ప్రజా ఉద్యమాల నిర్మాణానికి పార్టీ తీసుకున్న నిర్ణయాలను వివరించి, ప్రజలు కమ్యూనిస్టుపార్టీతో సహకరించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. 5 ఎకరాలొపు పేద రైతాంగం నుండి బలవంతంగా దాన్యం లెవీ వసూలు చెయ్యడానికి పూనుకుంటున్న అధికారుల వర్తనను తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో ప్రజలు తీవ్రమైన అసంతృప్తి చెందారు. దేశంలో నిరపేక్షంగా పెరిగిపోయిన ధరలు, అధిక పన్నులు, నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరుకున్నవి. 4 వ ప్రణాళిక వాయిదా వేశారు. విదేశీ అప్పులతో ప్రభుత్వం దివాళా తీసింది. రూపాయి విలువ తగ్గింపుతో కాంగ్రెసు ప్రభుత్వ దివాళాకోరు విధానం వరకాష్ఠ చేరుకున్నది. అందువల్లనే 1967 ఎన్నికల్లో 9 రాష్ట్రాల్లో ప్రజలు కాంగ్రెసును ఓడించారు. కాని కేంద్రంలో కాంగ్రెసే అధికారంలోకి వచ్చింది. మునుపటిలాగా తమ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డు లేకుండా అమలుజరుపుటకు కాంగ్రెసు ప్రభుత్వానికి సాధ్యంకాలేదు.

కాంగ్రెసు ప్రభుత్వాల మాదిరిగానే మిశ్రమ ప్రభుత్వాలు ప్రజల సౌకర్యంకోసం కొన్ని మంచి పనులు చేశాయి. కేరళలో మహామాయ ప్రసాద్ సిన్హా ప్రభుత్వం కమ్యూనిస్టు మంత్రుల సహాయంతో ఆ రాష్ట్రంలో ఏర్పడిన భయంకరమైనక్షామాన్ని నివారించడంలో చేసిన ప్రశంసనీయమైన కృషికి, మాకో లోక్‌సభ స్పీకరు, ఆ రాష్ట్ర గవర్నరు అయిన అనంతశయనం అయ్యంగార్ తోహర్షిస్తూ చెప్పాడు. అదే విధంగా పంజాబు రాష్ట్రంలో కమ్యూనిస్టు మంత్రి సత్యపాల్ డాంగ్ కార్మికుల హక్కులను కాపాడడంలోను, ఆహార సమస్యా పరిష్కారంలోను గొప్ప కృషి సాగించాడు. ఇదివిధంగా ఈ ప్రభుత్వాలు కొంతకాలం కొనసాగితే వచ్చే ఎన్నికల్లో దేశంలో కాంగ్రెసు తుడిచిపెట్టుకొని పోతుందని కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు భావించారు. అందువల్ల గవర్నర్ల సాయంతో ఈప్రభుత్వాలను దెబ్బతీయడానికి ముఖ్యంగా కేరళ, బెంగాల్ రాష్ట్రాల్లో బ్రిటిష్ ప్రభుత్వం కాలేదాకులైన ఐ. ఎ. యస్. అధికారులను గవర్నర్లుగా పంపి, ప్రభుత్వాలను కూలద్రోసి వీరప్రాతకు పూనుకున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామికాన్ని నాశనం చెయ్యడానికి తలపెట్టిన కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వ దుర్నయం బెంగాల్ ప్రజల ప్రతిఘటించి ప్రజాస్వామిక పరిరక్షణ కోసం జరుపుతున్న సాహసోపేతమైన పోరాటం భారతదేశంలోని ప్రజాస్వామికశక్తులన్నీకీర్తిస్తున్నాయి. తరువాత ఏమిచేయాలో తెలియక శ్లేష్మంలోపడిన ఈగలాగా, కాంగ్రెసు నాయకులు తాము సృష్టించిన రాజ్యాంగ సంక్షోభంలోపడి ముందుముగ్గర కోతకగిలజాలుబడున్నారు. కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మ హోమ్‌లో కలిసి బెంగాల్ ప్రజలను అణచడానికి మిలిటరీ, పోలీసు బలగాలను ఉసికొల్పినారు. సూపన్‌దోస్, చిత్తరంజన్ దాస్, లాంటి వీరవృత్తులు ఉద్భవించిన వీరబెంగాలు ప్రజావీరం మిలిటరీ, పోలీసు దౌర్జన్యాలను ప్రతిఘటిస్తూ పోరాడుతున్నారు. ఈ పోరాటం బెంగాలు పోరాటం మాత్రమే కాదు. పార్లమెంటరీ ప్రజాస్వామికాన్ని రక్షించుకోవడంకోసం జరిగే భారత ప్రజలందరి పోరాటం. ఎందుకంటె తాము అధికారంలో ఉండడానికి హరియానాలో ఒక ఓటు మాత్రమే మెజారిటీ ఉందని, ఎంతకాలమో గిర్ అనే అరవై చిలదీయడం ద్వారాను అక్కడి ప్రభుత్వాలను కూల్చారు. హరియానాలో తమకు అనుకూలంగా వుంటుంది కాబట్టి మధ్యంతర ఎన్నికలంటున్నారు. కాని బెంగాలు, ఎంతాలు రాష్ట్రాల్లో వరసం తప్పదని చేసు చేసు పద్ధతులను అనుసరించారు. తీపోరులో కూడ అక్కడి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొందుమద్రోహులను చీలదీశారు ఆకర్షణైన కొల్లారి చట్టంతెస్తే ఇదేచోట్ల ప్రమోజనాలు దెబ్బతగులుతుందని, దాన్ని ప్రతిఘటించడానికి పూనుకొన్న జనసంఘంతో కలిసి ప్రభుత్వం చేస్తున్నారు. ఈ విధంగా రాష్ట్రానికొక విధంగా తాము చెప్పిందే వేదమన్న రీతిగా ప్రవర్తిస్తూ విరంతశంగా ప్రజాస్వామికం గొంతునులిమి వెయ్యడానికి కేంద్ర కాంగ్రెసు నాయకులు పూనుకుంటున్నారు, దోపిడి వర్గాల ప్రయోజనాలను రక్షించడానికి, మునుపటిలాగ సాధ్యం కానందువల్లనే తమకు అధికారం పోతే తెలిసి కూడా ఈ అకృత్యాలకు పూనుకున్నారు. కాబట్టి బెంగాల్ ప్రజాపోరాటం, కమ్యూనిస్టుల పోరాటం మాత్రమేకాదు. పార్లమెంటరీ ప్రజాస్వామికాన్ని ప్రేమించే ప్రజలందరి పోరాటంగా రావించి తమ సంఘీభావాన్ని ప్రదర్శించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

తరువాత శ్రీ పూల సుబ్బయ్య, శాసన సభ్యులు మాట్లాడుతూ నుస్సీంకోట్ రోపు పట్టిన, రైతాంగమంతా వ్యతిరేకించి పోరాడిన ఆదినపు తిప్పుతట్టాన్ని హెచ్చించి భూమిశిస్తు బిల్లుగా పేరుమార్చి ఎరోకంగా ప్రవేశపెట్టడానికి పూనుకొన్న రాష్ట్ర ప్రభుత్వ దర్శను నిశితంగా ఎండగట్టారు.

సభలో శ్రీ గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి, తాలూకాలో మధ్యమేనరు, ఇరిగేషనుల్లో విద్యుత్ శక్తి సరఫరా మున్నగు సౌకర్యాలు కలిగించాలని డిమాండ్ చేశారు.

తరువాత అధ్యక్షుని వందన సమర్పణతో జయజయ ధ్వనాల మధ్య సభ జయప్రదంగా ముగిసింది.

చినగోపతిలో కమ్యూనిస్టు శాఖ

అమ్మంగి, జనవరి 1

అమ్మంగిలాలూకా చినగోపతి గ్రామంలో డిసెంబరు 25 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ సభ్యులసమావేశం శ్రీ పొట్లపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతనజరుపబడినది. ఈ సమావేశంలో జిల్లాకమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీయుతులు వంపిట రామారావు, తాళ్ళపల్లి శ్రీరాములు పాల్గొని రాజకీయ నిర్మాణ విషయములపై నివేదించారు. శ్రీ పొట్లపల్లి నాగేశ్వరరావు కార్యదర్శిగా శాఖనుఏర్పాటు చేయబడినది.

ఆదనపుపన్నును రద్దుచేయాలని, బంజరు, సాగుకియోగ్య భూములను ఎట్టలివ్వాలని ప్రభుత్వాన్నికోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది.

అతీగతీలేని ఇండ్లస్థలాలు

రాజమండ్రి, జనవరి 1

రాజమండ్రి మునిసిపాలిటీ కోరంగి నూకరాజు లే అవుట్ స్కీములో ఇండ్లస్థలాలను ప్రత్యేకించబడిన వారి సమావేశం శ్రీ ఎం. వి. రామదాసు అంతులు అధ్యక్షతను నాళం వారి వీధిలో డిసెంబరు 29 న జరిగింది.

కాపన సభ్యులు శ్రీ చిట్టూరి ఎర్రశర్మ చౌదరి, కోరంగి నూకరాజు లే అవుట్ స్కీమ్ క్రింద అని చాలా సంవత్సరాల క్రితం ఇండ్లస్థలాలను ప్రత్యేకించినా ఇంత వరకూ దాని అతీగతి చూడక పోవడం దురదృష్టకరం. ప్రజలు పౌరవతో ఆ స్కీమును అమలు జరిపించుకోవాలని అన్నారు.

అనేక మంది తర్పులలో పాల్గొని సుదీర్ఘమయిన తర్పులు జరిపిన అనంతరం "సైకిండ్ సమస్య పరిష్కారానికి కృషి చేయడానికి అధికారులతో చర్చించుటకు శ్రీ భైరవభట్ల సూర్యనారాయణ కన్వీనరుగా ఆరుగురితో ఒక్క కమిటీని ఎన్నుకుంటూ, "అధికారులకు మెమొరాండం ఇచ్చి, స్కీములోని సభ్యులందరి వాడి సమావేశం జరిపి, సంక్రాంతికి ముందుగానే ఆ స్థలాలలో ఇండ్లు కట్టుకునే ఏర్పాట్లు చేసుకోవలసిందిగా సభ్యులను కోరుతో నూతిన్నాలను చేశారు.

నిడుమోలు సహకార సంఘ ఎన్నికల్లో పిడివాదుల ఓటమి

నిడుమోలు, జనవరి 1

కృష్ణాజిల్లా దివి తాలూకా నిడుమోలు విశాల సహకార పరపతి సంఘం ఎన్నికలు డిశంబరు 23 వ తేదీన జరిగినవి. కమ్యూనిస్టుపార్టీ యితర అభ్యుదయ కామందులు కలసి ఏర్పడిన వంటలో మొదట పిడివాదులు కలియటం జరిగింది. ఒక ఓటు తీసుకొనటానికి కూడా ఒప్పందము చేసుకొని నామినేషన్ వేయటం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ తరపున 5 గురు నామినేషనులు వేయటం జరిగింది. యితర అభ్యుదయ కామందులు ఇద్దరు నామినేషన్ వేయటం జరిగింది. దీనికి వ్యతిరేకముగా మంత్రిపాలెం భూస్వాములు పోటీ చేసినారు. యీ భూస్వాములు కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకులు. భూస్వాములు డబ్బు ఆశ చూపుతూ, పిడివాదుల తాలూకా నాయకత్వం కమ్యూనిస్టులను ఓడించడమే మన కర్తవ్యము. ఎవరితో కలసినా పరవాలేదని సలహా యిచ్చుటచేత పిడివాదులు భూస్వాములతో కలియటం జరిగింది. మొదటి ఒప్పందం ఉల్లంఘించారు. దీని పరిణామం ఓటర్లు పిడివాదులను, భూస్వాములను తన్నివేశారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ సమితి సభ్యులైన కామ్రేడ్ కుందేటి లక్ష్మయ్యకి 448 ఓట్లు రాగా పిడివాద అభ్యర్థికి 188 ఓట్లు వచ్చినవి. కామ్రేడ్ లక్ష్మయ్య సహకార సంఘములో వైస్ ప్రెసిడెంటుగా ఎన్నుకోబడినాడు.

సహకార సంఘమునకు కమ్యూనిస్టుపార్టీ తరపున, యితర అభ్యుదయ కామందుల పక్షమున యీ క్రిందివారు పోటీలో డైరెక్టరుగా ఎన్నుకోబడినారు.

1. శ్రీ మల్లంపాటి శ్రీ రామచంద్రరావు (ప్రెసిడెంటు) (1) శ్రీ కుందేటి లక్ష్మయ్య (వైస్ ప్రెసిడెంటు) (3) కొండపల్లి లక్ష్మీనారాయణ, (4) కాకుమాని చంద్రశేఖరరావు (5) కొడాలి వెంకటేశ్వర్లు, (6) నారగాని సుబ్బారావు, (7) బుద్ధాల ఓంకారాలు (8) లింగంనేని బ్రహ్మానంద కృష్ణ. భూస్వాముల మీద పిడివాదుల మీద గెలిచినారు. డిపాజిట్లు తరపున శ్రీ కొండవల్లి బుల్లిభద్రునరావుగారు పోటీలేకుండా రావడం జరిగింది.

పామర్రు హోటల్ యజమాన్ల సంఘ సమావేశం

పామర్రు, డిసెంబరు 13

కృష్ణాజిల్లా పామర్రు స్థానిక శ్రీ రామ మోహన్ విలాస్ కాఫీ హోటలులో తి. 25.12.67 తేదీన శ్రీ యం. రామారావు గారి అధ్యక్షత క్రింద హోటళ్ళు ఆపేసి యేమను భారసత్వత్య సమావేశంజరిగింది

వందవారను గురించి కేంద్ర ప్రభుత్వము తీసుకున్న దర్శను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి 60 శాతంలోనే హోటళ్ళవారికి, డ్రింకు షాపు టీస్టాల్వారి దేశరేస్ మిఠాయి దుకాణముల వారలకు, కంటోలు ధరలు వందవారను నష్టమాయ చేయవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ పరోక తీర్మానమును ఆమోదించారు.

శ్రీరామమోహన్ విలాస్ కాఫీహోటలు పార్టనరుగా శ్రీ యం. రామారావు ఆసేసి యేమను తాయింటు నిర్వహిస్తారు, యిన్ని కయ్యాడు.

శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు మహాసభ తేదీల మార్పు

జనవరి 17, 18 తేదీల్లో పాలకొండలో

టీపుడుపల్లి, జనవరి 1

శ్రీకాకుళంజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ గతంలో ప్రకటించిన ప్రకారం జనవరి 1, 2 తేదీలలో గాకుండా జనవరి 17, 18 తేదీలలో పాలకొండలో జరుగుతాయి. ఈ మార్పులు కామ్రేడ్స్ గుర్తించాలని కోరుతూ జిల్లా సమితి కార్యదర్శి శ్రీ యం. అప్పాయి నాయుడు ప్రకటిస్తున్నారు.

వందాలలో 55 ఏళ్ళవయస్సుగల బల్వంతరావ్ అనే ఆమె గతవారం ఒక బుగ్గ శిశువును (13 వ బిడ్డ) ప్రసవించింది. అదేరోజున ఆమె కుమార్తె, కోడలు ఇద్దరూ ఇద్దరు బుగ్గకుమారులను ప్రసవించారు.

బంజర్లను సత్వరం పేదలకుపట్టాలివ్వాలి

నాగార్జునసాగర్ పేరుతో విధించిన నిషేధ ఉత్తర్వులను రద్దుచేయాలని ఒంగోలు తా॥ కమ్యూనిస్టు మహాసభ డిమాండ్

ఒంగోలు, జనవరి 1

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతమనే పేరుతో బంజర్లను పేదలకు పట్టాలకు ఇవ్వకుండా విధించిన నిషేధ ఉత్తర్వులను తొలగించి, భూములను వెంటనే సాగుదార్లకు పట్టాలకివ్వాలని గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు మహాసభ డిమాండ్ చేసింది.

డిసెంబరు 24 25 తేదీలలో ఒంగోలు తాలూకా మహాసభ ఉర్పి గ్రామంలో జరిగింది. 40 గ్రామాల నుండి 180 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. 24 వ తేదీ సాయంత్రం 3 గంటలకు నల్లూరి అంజయ్య జండా ప్రతిష్ఠాపనతో మహాసభ ప్రారంభమయింది శ్రీయుతులు కూచిపూడి వేంకటేశ్వర్లు, ఎన్నుబ్బారావు, దరిశెట్టి సుబ్బారావు మహాసభకు అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు నాకాని వెంకటస్వామి బోడపాటి లక్ష్మయ్య మిరపల వెంకటసుబ్బయ్య సారథ్య సంఘంగా ఎన్నుకోబడ్డారు.

తాలూకాకమిటీ కార్యదర్శి నాకాని వెంకటస్వామి తాలూకా ఉద్యమాన్ని గురించి పార్టీకార్యక్రమాలను, ప్రజాసంఘాల కార్యక్రమాలను, పార్టీనిర్మాణం మొదలగు విషయాలపై నివేదికనూ రిపోర్టు ఇచ్చారు. కార్యదర్శి రిపోర్టుపై చర్చ జరిగింది. 20 మంది ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. చర్చలకు కార్యదర్శి సమాధానం చెప్పిన అనంతరం రిపోర్టు మహాసభచే అంగీకరించబడింది.

జిల్లాపార్టీ సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ బొడ్డు కృపానందం రాజకీయ రిపోర్టు ఇచ్చారు.

వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని, కూలీలందరను ఐక్యపరచడం చేయడమే కార్యక్రమం చేపట్టాలని చర్చించారు.

బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన కేంద్ర కాంగ్రెసు దమనత్వదుష్ట దర్శను నిరసిస్తూ ఈ మహాసభ తీర్మానించింది. ప్రస్తుతం బెంగాల్లో సాగుతున్న పోలీసు రాజ్యాన్ని అమానుష హత్యాకాండనూ నిరసించింది.

ఆదనపు శిస్తుతట్టాన్ని రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

నాగార్జునసాగర్ ప్రాంతమనే కారణంతో ఒంగోలు తాలూకాలో బంజరు భూములను పేదలకు పట్టాలను ఇవ్వకుండా విధించిన నిషేధ ఉత్తర్వులను రద్దుచేసి ఆ భూమిని సాగుదార్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది.

నూతన కార్యవర్గం

అనంతరం 31 మందితో తాలూకా కౌన్సిల్‌ను, 18 గురుతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాకాని వెంకటస్వామిని కార్యదర్శిగాను, బోడపాటి లక్ష్మయ్య, మిరపల వెంకటసుబ్బయ్య గార్లను సెక్రటేరియట్ సభ్యులుగాను ఎన్నుకొన్నారు.

కార్యవర్గ సభ్యులుగా నల్లూరి అంజయ్య, కరవది వెంకటేశ్వర్లు, మన్నె వెంకటేశ్వర్లు, నల్లూరి వెంకటేశ్వర్లు, పరేటి వెంకట సుబ్బయ్య, పిన్నక యల్లయ్య, ఎన్నుబ్బారావు, దరిశెట్టి సుబ్బారావు కరవది బలరామిరెడ్డి, జిలానిజాని, గార్లను ఎన్నుకున్నారు. 25 తేదీ రాత్రి బహిరంగ సభ జరిగింది. కృపానందం, వెంకటస్వామి, నల్లూరి అంజయ్య మాట్లాడారు. సభకు 1500 మంది ప్రజలు వచ్చారు. గ్రామంలో ఊరేగింపు జరిగింది

మహాసభ ఏర్పాట్లు చాలా చక్కగా ఉన్నవి. గ్రామమంతా ఎర్రజండాలతోను, తోరణాలతోను నిండిపోయింది.

రు. 25 వేల పార్టీ నిధి సేకరణకు నిర్ణయం

దివి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశ బృహత్ కార్యక్రమం

పల్లనల్లి, జనవరి 1

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభల లోపల కృష్ణాజిల్లా దివి తాలూకాలో పార్టీ నిధికి 25 వేల రూపాయలు వసూలు చేయాలని తాలూకా సమితి సమావేశం నిర్ణయించింది

నిధి సేకరణ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించడానికి ఈ సమావేశం దానాలు సైతం ఏర్పాటుచేసింది.

విశాలాంధ్ర దినపత్రిక చందాదార్లలో డిసెంబరు ఆఖరున పూర్తి అయ్యేవారిని కట్టుకొని వారి చందాలు పునరుద్ధరించుకొని తాలూకాలో విశాలాంధ్ర "దినపత్రికకొత్తచందాదారు" సంవత్సరం పొడవునా సాగించే నిర్ణయం తీసుకోబడింది.

ఈ సంవత్సరం పార్టీ నిధికొరకు జరిగిన వరికోత కార్యక్రమాన్ని సమీక్షించి తాలూకాలో గ్రామాలలోను వరికోతకోయించి పార్టీకి నిధిని సమకూర్చుటకు కృషి చేసిన పార్టీ కార్యకర్తలను, తమ శ్రమదానం చేసిన వ్యవసాయ కార్మిక, రైతు సోదరులను అభినందిస్తూ తీర్మానం ఆమోదించబడింది.

జనవరిలో 8, 9, 10, 11, 12 తేదీలలో విజయవాడలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశమవుతుంది. కమ్యూనిస్టు నాయకులను పునర్నిర్మాణంగా ఆహ్వానించి సభకుపంపుట, చిట్టూరి పెదముత్తేవి, పెద్దపోలు శ్రీకాకుళం గ్రామాలలో బహిరంగ సభలు జరపవలయునని, ఆ తేదీ నాటికి అయా వెంటను గ్రామంలో నిధి సమకూర్చు పూర్తి చేసి, బహిరంగ సభలలో నిధులు సమర్పించాలని కార్యక్రమం తీసుకోబడింది.

పొద్దుటూరు పట్టణ ఇన్కమ్ మహాసభ

పొద్దుటూరు, జనవరి 1

కడపజిల్లా పొద్దుటూరులో ఇటీవల ఇన్కమ్‌టాక్స్ సభ జరిగినది.

ప్రదేశ్ ఇన్కమ్ కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు గారు సభ ప్రారంభోత్సవం చేస్తూ భారత - పాకిస్థాన్ సంస్థ అవసరాలు, లక్ష్యాలను గురించి వివరించారు.

ప్రదేశ్ యువజనసమాఖ్య అధ్యక్షులు శ్రీ ఐ. సుబ్బారెడ్డి, శ్రీ జె. వేమయ్య ప్రసంగించారు.

ఈ సభకు శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

పట్టణ ఇన్కమ్ అధ్యక్షులుగా సుప్రిమర్ కౌన్సిలర్ శ్రీ జె. వేమయ్య, ఉపాధ్యక్షులుగా డా. పి. చంద్రశేఖరరెడ్డి, శ్రీ జి. దత్తాత్రేయ, కార్యదర్శిగా శ్రీ ఆర్. సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్ దస్తగిరి, సభ్యులుగా శ్రీయుతులు కె. సుబ్బారావు, ఐ. సుబ్బారెడ్డి, ఆర్. రామసుబ్బారెడ్డి, ఆర్. చంద్రశేఖరరెడ్డి, వై. ఈశ్వరరెడ్డి, వి. విశ్వనాథం, ఎస్. లక్ష్మిరెడ్డి, డా. పి. లక్ష్మయ్య, పి. బాలయ్య, ఎస్. రామసుబ్బన్న, కె. కృష్ణమూర్తి ఎన్నికయ్యారు.

బ్రాహ్మణ కోడూరు

గుంటూరుజిల్లా బ్రాహ్మణ కోడూరులో భారత-సోవియట్ సాంస్కృతిక సంఘము సమావేశము గత నెల 17 న జరిగింది. ఈ ఏరియా మొత్తముగా యీ సంవత్సరములో 101 సభ్యులను చేర్చించారు. ఈ సమావేశమునకు పద్దులూరి రామకృష్ణ అధ్యక్షత వహించారు. సుమారు వెయ్యి మంది దాకా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తదనంతరము సోవియట్ ఫిలిం ప్రదర్శన జరిగింది. ఈసమావేశమునకు పద్దులూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు గోవిందదేవయ్య, చల్లపాటి వెంకటరత్నం, మెట్ల బ్రూనిరావు, రావిపేట చౌదరి, ప్రధాన కార్యదర్శిగా రామినేని భీమారావు, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు కంచెర్ల వెంకట్రావు, దాసరి తిరుపతిరావు, కోగంటిరావు గారు రామినేని సాంబయ్య ఎన్నికయ్యారు. మరో 15 మందితో కమిటీ ఏర్పడినది.

'గుంటూరు మండలి చరిత్ర' గ్రంథావిష్కరణ

గుంటూరు, డిసెంబరు 29

రవి ట్యుటోరియల్ కాలేజీలో 25 వ తేదీ సాయంత్రము 6 గంటలకు "గుంటూరు మండల చరిత్ర" గ్రంథావిష్కరణోత్సవ సభ జరిగింది.

ప్రారంభంలో హిందూ కళాశాలోపన్యాసకులు శ్రీ భట్టిప్రోలు హనుమంతరావు సభ ఉద్దేశాన్ని వివరిస్తూ స్వాగతించారు.

సభకు అధ్యక్షత వహిస్తూ పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంలోతెలుగువిభాగం ప్రధానపాఠ్యుడు శ్రీ యస్. ఎ. తోగాపూరు, గ్రంథ ప్రశస్త్యాన్ని వివరిస్తూ గ్రంథకర్త శ్రీ విష్ణుభొట్ల సూర్యనారాయణ గొప్ప పరిశ్రమచేసి గ్రంథాన్ని రచించారని అన్నారు. పరిశోధన నైపుణ్యతకు తగ్గట్టుగా తప్పులు రావటం సహజమని శ్రీ తోగాపూరు అంటూ గ్రంథంలో నూటికి తొంభై వంతులు దేశానికి పనికి వస్తుందని అన్నారు.

శ్రీ దిగవల్ల వెంకటాచారి గ్రంథావిష్కరణోత్సవం జరిగాడు.

అనంతరం డాక్టర్ మారేమండ రామారావు శ్రీ జమ్ముదుండ మాధవరావు శర్మ మున్నగువారు రచయిత కృషిని అభినందిస్తూ ప్రసంగించారు.

గ్రంథ ఆవిష్కరణోత్సవానికి కొండపు రవి ట్యుటోరియల్ కాలేజీవారు గ్రంథకర్త శ్రీ విష్ణ

పంచదార ధర కిలో రు 4 దగ్గర స్థిరపడుతుందటు

—శ్రీ జగ్జీవన్ రాం

కొచ్చిన్, జనవరి 1

వచ్చే కొద్దిరోజులలోనూ పంచదార ధర కిలో రు 3-50 నుండి రు. 4-00 ల మధ్య స్థిరపడగలదని తాను భావిస్తున్నట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు విదేశీ మార్కెట్టు కోల్పోకుండా వుండాలంటే పంచదార ఎగుమతి మానకూడదనని ఆయన అన్నారు

దేశంలో తగినంతగా ఆహార ధాన్యాల నిలవలు ఏర్పడేదాకా దక్షిణ ఆహార మండలాన్ని రద్దుచేసే సమస్య లేదని ఆయన అన్నారు.

వచ్చే అక్టోబరు నాటికి 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాల నిలవలు ఏర్పడుతాయనీ, తదనంతరంజరిగేముఖ్యమంత్రుల సమావేశం ఆహార మండలాలను గురించి పునరాలోచిస్తుందనీ ఆయన అన్నారు. ముఖ్యమంత్రుల నిర్ణయం జరుగకుండా ఈ సమస్యపై మార్పులు జరగవని కూడా ఆయన అన్నారు.

తిరువనంతపురం నుండి ఢిల్లీ వెళుతూ దారిలో స్థానిక విమానాశ్రయంలో ఒకవ్యక్తికాగ్రోలో ఆయన పై విధంగా అన్నారు.

ఆహార పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ ఆయన. కొరత వున్నప్పటికీ, గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం పరిస్థితి మెరుగని అన్నారు.

విస్తృత ప్రజా, ప్రభుత్వ సంబంధాలు పెంపొందాలని రాష్ట్రపతి

కలకత్తా, జనవరి 1

ప్రజల సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు, దేశ సమైక్యత పెంపొందేందుకూ ప్రజలలో పరస్పర అవగాహన సహకారాలు పెంపొందేందుకూ, ప్రభుత్వానికీ ప్రజలకూ మధ్య సంబంధాలు పెంపొందాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేడిక్కడ అన్నారు.

నేడిక్కడ ఒక గ్రంథ ప్రచురణ కర్తల పదవ్నును ప్రారంభిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందవలసిన అవసరత నేడు ఎంతైనా వున్నదని అన్నారు.

మానవునికీ, మానవునికీ మధ్య భావాల వినిమయమే నాగరికతకు మూలం అని ఆయన అన్నారు.

భారత ఇన్ఫర్మేషన్ అండ్ ఇంజనీర్స్ కేంద్ర కార్యాలయ నూతన భవనానికి నేడిక్కడ రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన దేశ ప్రణాళికాబద్ధ పురోగతికి ఐక్యత అవసరమని అన్నారు.

కార్లనాణ్యత తగ్గుదల

పాండే కమిషన్ నివేదిక

న్యూఢిల్లి, జనవరి 1

దేశంలో తయారవుతున్న కారుల నాణ్యం దిగజారటానికి కారణం నాణ్యతతో సంబంధ లేకుండా ప్రభుత్వం కారుల ధరల మీద కంట్రోలు విధించటమూ, పెట్టుబడిదారులలో నాణ్యతపట్ల శ్రద్ధ లోపించటమూ కారణమని, ఈ విషయమై ఏర్పాటు చేయబడిన పాండే కమిషన్ తన నివేదికలో తెలియజేసింది.

గతకొద్ది సంవత్సరాలలోనూ కారుల నాణ్యం తగ్గిపోయిందని కూడా ఈ కమిషన్ అభిప్రాయ పడింది.

కొందరు పెట్టుబడిదారులు తయారైన వస్తువుల నాణ్యత ఎలా వుందోకూడ పరిశీలించటం లేదని కమిషన్ తెలియజేసింది.

కారులను తయారు చేస్తున్న వారు అందుకు కావలసిన ముడి పదార్థాలనూ, విడిభాగాలనూ ముందుగా తమదుర్వినియోగపరుస్తున్న కంట్రాక్టులద్వారా, కొనగోలు చెయ్యటం లేదు.

కారుల నాణ్యత పెరగటానికి, ముడి పదార్థాల దగ్గరనుండి, కారుతయారయి అమ్మకం వరకూ నాణ్యతమీద గట్టి అజమాయిషీవుండాలని ఈ సంఘం అభిప్రాయ పడింది.

కార్ల నాణ్యతను గురించి ప్రభుత్వం ఒక పరిశోధక కేంద్రాన్ని, క్రొత్త నమూనాల రూపకల్పన కేంద్రాన్ని స్థాపించాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

శివసేన అధిపతి ఠాకరేపై కేసు

బొంబాయి, జనవరి 1

ప్రజలను పెదిరిస్తూ, వారిమీద దుర్భాషలకు దిగాడన్న ఆరోపణలో శివసేన అధినేత శ్రీ ఠాకరేమీద పోలీసులు థానా కోర్టులో ఒక కేసు పెట్టారు.

నవంబరు 12 న థానాలో జరిగిన శివసేన ప్రదర్శనలో శ్రీ ఠాకరే ప్రసంగాన్ని పోలీసులు సాక్ష్యంగా ఉదహరించారు.

ఆ సభలో శ్రీ ఠాకరే మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎమ్. వి. షిండే రాజీనామా చేయాలనీ, లేకపోతే ఆయనను గాడిదమీద ఊరేగించుతానని పెదిరించాడు.

థానా మునిసిపాలిటీలో శివసేనకు మెజారిటీవుంది. శ్రీ షిండే శివసేన టిక్కెట్టుమీద ఎన్నికై తరువాత ఒక సమస్యమీద శివసేనకు అనుకూలంగా ఓటు వెయ్యటానికి నిరాకరించాడు.

అస్సాంలో బియ్యం మిల్లులు మూతపడే ప్రమాదం

ధాన్య సేకరణ విఫలం

గౌహతి, డిసెంబరు 31

అస్సాం రాష్ట్రంలోని 50 కోట్ల విలువ చేసే 450 రైస్ మిల్లులను యజమానులు మూసివేసే ప్రమాదం ఏర్పడింది.

ప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ ధాన్యసేకరణ విఫల మయ్యాయనీ, అందువల్ల రైసు మిల్లులకు కంట్రోలు ధరలకు ధాన్యం లభ్యం కావటం లేదని ఇందుకు కారణం చెబుతూ రాష్ట్ర రైసుమిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. కేజ్రీవాల్ నేడొక

యు. పి. లో ఎస్ ఎస్.పి. మంత్రుల రాజీనామా

జనవరి 6 న

లోహియానగర్, జనవరి 1

జనవరి 6 న ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని యస్. యస్. పి మంత్రుల రాజీనామాలు రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించబడతాయని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ప్రభునారాయణసింగ్ నేటి రాత్రి పి టి ఐ విలేకరికి చెప్పారు

తాను జనవరి 3 వ మోడీనగర్ వెళతానని జనవరి 5 న తిరిగి వచ్చి అందరి రాజీనామాలు గవర్నర్‌కు సమర్పిస్తానని అన్నారు

(ఈ వార్త నిన్న అందినవరకు ప్రచురించాం. సం॥)

ఏ అంగీకృత కార్యక్రమాన్ని అమలు పరచని ఐక్యసంఘటన మంత్రి వర్గాన్నుండి ఉపసంహరించు కోవలసిందిగా తమ మంత్రులకు యస్. యస్. పి. జాతీయ మహాసభ ఆదేశిస్తూ చేసిన నిర్ణయంపై ఆయన వ్యాఖ్యానిస్తూ యీ విషయం చెప్పారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో యస్. యస్. పి. మంత్రులు 5 గురు వున్నారు. ముగ్గురు కాబినెట్ మంత్రులు. ఇద్దరు డిప్యూటీ మంత్రులు, వారిపేర్లు యివి;

ప్రభునారాయణసింగ్ (కార్మిక మంత్రి) రామ్ స్వరూప్‌వర్మ (ఆర్థిక మంత్రి), మంగల్‌దేవ్ విశారద్ పి, డబ్ల్యు. డి.), లోక్‌యాదవ్ (వ్యవసాయ ఉపమంత్రి), అనంతరామ్‌పాల్ (విద్యాశాఖ ఉపమంత్రి).

మహాసభ తీర్మానం

లోహియానగర్, జనవరి 1

ఉత్తరప్రదేశ్ ఐక్యసంఘటన ప్రభుత్వం నుండి ఉపసంహరించు కోవలసిందిగా తమ పార్టీ మంత్రులకు ఆదేశిస్తూ చేసిన తీర్మానాన్ని సంయుక్త సోషలిస్టుపార్టీ తృతీయ మహాసభ నేటిరాత్రి ఏకగ్రీవంగా ఆమోదించింది.

అంగీకృత కార్యక్రమంలో ఏ ఒక్కటి ప్రభుత్వం అమలుపరచలేక పోయిందని ఈ తీర్మానం తెలిపింది.

50 శాతం భూమి శిస్తు మినహాయిస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం అమలుపరచలేకపోయిందని తెలిపింది.

ఎలాంటి దౌన్యం లేకుండా తమ రాజీనామాలను నేరుగా గవర్నర్‌కు సమర్పించవలసిందిగా తెలిపింది.

చరణ్ సింగ్ నిరాకరణ

విశ్వాస తీర్మాన సమస్యపై

లక్నో, జనవరి 1

రాష్ట్ర శాసనసభలో సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం తనపై విశ్వాసం వున్నదో లేదో తెలుసుకోవాలన్న సంయుక్త సోషలిస్టుపార్టీ డిమాండ్‌ను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు నిరాకరించాడు.

ఈ మేరకు గయో యస్. యస్. పి. మహాసభ ఆమోదించిన తీర్మానంపై ఆయన వ్యాఖ్యానిస్తూ రాష్ట్ర శాసనసభలో విశ్వాసం మూరగానే సమస్య యేన్నడూ ఉత్పన్నం కాదు అని అన్నాడు.

ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టుకోవచ్చునని అన్నారు.

ఎకరన చేశాడు.

కేంద్ర ప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ రాష్ట్ర శాఖలు రెండూ ఈ సంవత్సరం 34 లక్షల కింటాళ్ళు ధాన్యం సేకరించాలని లక్ష్యం పెట్టుకోగా, 2,7 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే సేకరించటం జరిగింది. అందువల్ల రైస్‌మిలులు తమ పూర్తి శక్తిలో 10 శాతం పనిని మాత్రమే చేస్తున్నాయి. అని ఆయన తెలియజేశారు.

గౌహతిలో ఉన్న 21 రైసు మిల్లులలో ఇప్పటికే 15 మిల్లులు మూతబడ్డాయి.

గుజరాత్‌లో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుబోధ్ మెహతా ప్రభృతుల అరెస్టు

ముఖ్యమంత్రి యెదుట ప్రదర్శన సందర్భంగా

భావనగర్, జనవరి 1

నర్మద ప్రాజెక్టును అమలు పరచాలని భావనగర్, బారాఫూర్ రైల్వే మార్గాన్ని నిర్మించాలనీ, పౌర సరఫరాద్వారా, మనిషికి ఒకరికి కిలోగ్రాము చొప్పున పప్పు దినుసులు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి హితేంద్ర దేశాయ్ ముందు ప్రదర్శన చేసిన గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సుబోధ్ మెహతా (తర్కుతులను గడ్డాతో అరెస్టు చేశారు.

సౌరాష్ట్ర జాతీయసంస్థ వార్షికసమావేశం సందర్భంగా టౌన్ హాల్‌లో ముఖ్యమంత్రి ప్రసంగించుకుండా లోపలికి వస్తున్న ప్రదర్శకులను పోలీసులు నిరోధించారు.

అరెస్టు అయినవారిలో 9 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు వున్నారు.

రాజస్థాన్ ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం పెంపు

జైపూర్, జనవరి 1

నెలకు రు 532 అంతకన్న తక్కువ జీతం పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని పెంచుతూ రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ పెంపు గత సంవత్సరం నవంబరు 1 నుండి అమలులోకి వస్తుంది.

ఈ నెలలో విల్సన్ మాస్కో సందర్శన

లండన్, జనవరి 2

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ ఈ నెలలో మాస్కో సందర్శించినప్పుడు వియత్నాం సమస్యపై సోవియట్ ప్రధాని కొసిగిన్‌తో చర్చలు జరుపుతారని నేడిక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలిసింది.

విల్సన్ మాస్కో పర్యటన కార్యక్రమం వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటిత మవుతాయి.

జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు (తేదీమానం ప్రకారం) నూతన సంవత్సర ప్రారంభసందర్భంలో వియత్నాంలో అమలుజరిగే పోరాట విరమణ సమయంలో విల్సన్ - కొసిగిన్‌ల చర్చలు జరగవచ్చునని దౌత్యవర్గాల వారు అంటున్నారు.

అవిశ్వాస తీర్మానం పెట్టవలసిందిగా కాంగ్రెస్ శాసనసభ పార్టీని సవాల్ చేశాడు.

మంత్రుల ఉపసంహరణ నిర్ణయంపై వ్యాఖ్యకు నిరాకరణ

సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం నుండి తమ మంత్రులు ఉపసంహరించుకొంటారన్న యస్. యస్. పి తీర్మానంపై వ్యాఖ్యానించడానికి చరణ్‌సింగ్ నిరాకరించాడు.

ఎస్. ఎస్. పి. లో విలీనీకరణ సమస్య

తొందరపాటు పనికిరాదని పి. ఎస్. పి. మంత్రి

పరిడ్‌నగర్ (కాన్పూర్) జనవరి 1

ఎస్ ఎస్. పి లో కలపటాన్ని గురించి తమపార్టీ ఎటువంటి తొందరపాటు చర్య తీసుకోరాదనీ, ఈ విషయమై జాగ్రత్తగా ఆలోచించవలసి వుంటుందనీ ఉత్తరప్రదేశ్ పి. ఎస్. పి. మంత్రి నేడిక్కడ అన్నారు.

ఇక్కడ జరుగుతున్న పి. ఎస్. పి. 9 వ మహాసభ నేటి రెండవరోజున రాజకీయ తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన పైవిధంగా అన్నాడు.

దేశంలో ప్రజాస్వామ్య, సోషలిస్టు సమాజ స్థాపన పి. యస్. పి. లక్ష్యమని ఆయన అన్నాడు. స్వాతంత్ర్యోద్యమకాలంలో రూపొందించిన తమ పార్టీ ఏకాకాన్ని కాంగ్రెస్‌పార్టి మార్చుకోవాలని ఆయన అన్నారు.

లండన్‌లో అజీజ్ డిటెక్టివ్‌లచే రహస్య ప్రదేశానికి తరలింపు

లండన్, జనవరి 1

సోవియట్ పౌరవిమానాన్ని వదులుతున్న బ్రిటిష్ పౌరవిమానాన్ని కోరుకున్న సోవియట్ యువకుడు ప్రతినిధివర్గ సభ్యుడు అజీజ్ నేడు లండన్ విమానాశ్రయంలో దిగగానే బ్రిటిష్ డిటెక్టివ్‌లు అతనిని ఒక అంబులెన్స్ కారులో ఒక రహస్య ప్రదేశానికి తీసుకు వెళ్ళిపోయారు.

భారతదేశంలో పర్యటించటానికి వచ్చిన ఒక సోవియట్ యువకుల బృందంలో అజీజ్ సభ్యుడు. ఇతడు డిసెంబరు 20న ఢిల్లీలోని అమెరికా దౌత్య కార్యాలయంలోకి పోయి, తరువాత బ్రిటిష్ పౌరత్వంకోసం దరఖాస్తు చేశాడు. (యు. ఎస్. ఐ.)

ముగ్గురు జోర్డాన్ సైనికుల మరణం

ఇజ్రాయిల్ సైన్యాల కాల్పుల్లో

అమ్మాన్ (జోర్డాన్), జనవరి 1

జోర్డాన్ సైన్యాలపై ఈరోజు ఇజ్రాయిల్ సైన్యాలు కాల్పులు జరపగా ముగ్గురు జోర్డాన్ సైనికులు చనిపోయారనీ, ఆరుగురు గాయపడ్డారనీ జోర్డాన్ సైనికాధికారులు నేడిక్కడ ప్రకటించారు.

అయూబ్ పాలన ఉత్సవాలు ప్రారంభం

న్యూఢిల్లి, జనవరి 1

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ 10 సంవత్సరాల పాలనకు చిహ్నంగా ఉత్సవాలను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు దేశవ్యాపితంగా ప్రారంభించినట్లు పాక్ రేడియో తెలిపింది.

అయూబ్ ప్రభుత్వ విజయాలను ప్రస్తుతిస్తూ దేశంలోని ప్రముఖనగరాలు, పట్టణాలపైన పైమానికి దళాలు లక్షలాది కరపత్రాలను, పాకెట్ పుస్తకాలను వెదజల్లాయి.

ఈ ఉత్సవాలు ఒక సంవత్సరంపాటు కొనసాగుతాయని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

బ్రెజ్నెవ్ కైరో సందర్శన వాయిదా

కైరో, జనవరి 2

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ ఈజిప్టు పర్యటన ఇది వరకు ప్రకటించినట్లు జనవరి 7 నుండిగాక మరో వేదీకి వాయిదా పడవచ్చునని తెలుస్తోంది.

మాస్కోలో అనేక ముఖ్య సమావేశాలు జరుగుతున్నవి దృష్ట్యా జనవరి 7 వ తేదీన ఆయన రాజధాని వదలటానికి వీలులేకపోవచ్చని అల్-అహ్రామ్ వ్రాసింది.

అస్వాన్‌డామ్ 8 వ వార్షికోత్సవాలలో పాల్గొనటానికి బ్రెజ్నెవ్ 9 వ తేదీన కైరోకు రావలసి వుంది.

గుంటూరులో శ్రీ వావిలాల షష్టిపూర్తి ఉత్సవం

పలువురు ప్రముఖుల అభినందనలు : ఆర్మీనియా ప్రతినిధివర్గం శుభాకాంక్షలు

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, జనవరి 2

శ్రీ క్రొవ్విడి లింగరాజు అధ్యక్షతన సమ్మేళనం. నిస్వార్థ దేశభక్తుడు, ఆంధ్ర జాతనాయకుడు. రాజకీయ నిపుణుడు. వక్త. శాంతిసమరయోధుడు. సామ్యవాది అయిన



శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య షష్టిపూర్తి సన్మానసభ గుంటూరులోని ఏకా దండయ్య హాలులో జరిగింది. జిల్లా అంతటి నుండి వచ్చిన ప్రముఖులతోను, పురజనులతోను హాలంతా క్రిక్కిరిసి పోయింది.

శ్రీ వావిలాలకు అనేక సంస్థలవారు, ప్రముఖులు పూలమాలలు వేసి, సూతన వస్త్రాలు సమర్పించి ఆయనపట్ల తమ ప్రేమాభిమానాలను ప్రదర్శించారు. గుంటూరు భారత రక్షా సంస్కృతీ సంఘం తరపున శ్రీ సి. వి. యస్. దాస్, శ్రీ డి. వెంకటాంజయ్య, పొగాకు కార్మికుల సంఘం వారు, విజయవాడ టింబరు మర్చంట్సు, ఆహ్వాన సంఘం తరపున శ్రీ వావిలాల సోమయాజులు సన్మాన పత్రాలు సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామకోటేశ్వరరావు ప్రదేశ్ ఇన్కమ్ ఉపాధ్యక్షులైన శ్రీ వావిలాలకు సూతన వస్త్రాలు సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆర్మీనియన్ ప్రతినిధివర్గ సభ్యులు బ్రూటియాన్, నోరెన్సు, కోస్తికియానులు కూడ సన్మాన సభలో పాల్గొని ప్రముఖ ఇన్కమ్ నాయకులు, ప్రసంగ శాంతి సంఘ కార్యకర్త యైన శ్రీ వావిలాల భవిష్యత్తులో కూడ పలవంతమైన ప్రజాసేవా తత్పర జీవితం గడపాలని ఆకాంక్షించారు సోవియట్ ప్రజల తరపున, తమ తరపున శుభాకాంక్షల నందజేశారు.

శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి స్వాతంత్ర్య సమర యోధులను పరిచయం చేశారు. వారందరికీ ఆహ్వాన సంఘంవారు పూలమాలలు వేసి సత్కరించారు.

శ్రీ శీలానంద్ 'నాదేశం' వారవత్రికను వావిలాల అభివందన సంచికగా ప్రకటించారు.

ప్రఖ్యాత శిల్పి, చిత్రకారులు శ్రీ వట్నాయక్ చిత్రించిన శ్రీ వావిలాల రూప చిత్రాన్ని జిల్లా కలెక్టరు శ్రీ వెంకట రత్నం ఆవిష్కరించారు.

తర్వాత జరిగిన అభివందన గోష్ఠిలో వావిలాల సోమయాజులు, పి. వి. హనుమంతరావు, ప్రకాశరావు కుంచల కృష్ణకేదార్, అమరేంద్ర కొల్లా శ్రీకృష్ణారావు ప్రభృతులు కవితాంజలి సమర్పించారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజు మాట్లాడుతూ మనందరికీ యిలాంటి ఒక పెద్దక అయితే శ్రీ వావిలాలకు దీటోబాటు జాతీయ నాయకుడొకడేవుండ అని. ఈ రెండు పేదికలద్వారా ఆయన దీనజన మూగవాణి వినిపించుగలంటే తగిన ఆయురారోగ్యాలు లభించాలని కోరుకున్నానని చెప్పారు.

శ్రీ వావిలాల తమకు జరిగిననన్మాన నానికి ఉపకారిణి సమాధానమిస్తూ యిలాముందు కూడా సామాన్య, పేద ప్రజానీకానికి యథోచిత రీతిని తన నిరాడంబర పద్ధతిలో సేవ చేస్తానన్నారు.

రాజకీయాశ్రయం ఇచ్చే హక్కు

విదేశీ రాయబార కార్యాలయాలకు లేదని భారత ప్రభుత్వ నోట్

న్యూఢిల్లీ, జనవరి 1

తమ రాయబారకార్యాలయాలలో ఏవ్యక్తికైనా, వ్యక్తులకైనా రాజకీయాశ్రయం యివ్వరాదని, దేశంలోని వివిధ దేశాల రాయబార కార్యాలయాలవారికి నేడు భారత ప్రభుత్వం తెలియజేసింది.

భారతదేశానికీ, విదేశాలకూ మధ్య స్నేహవాతావరణం పెంపొందించవలసేయటానికి తమ దేశపు ప్రయోజనాలకోసం పటురీతిగా కృషి చేసుకోవటానికి రాయబార కార్యాలయాలకు, భారతదేశ చట్టాలనుండి కొన్ని మినహాయింపు ఇవ్వటం జరిగింది. ఈ ప్రయోజనాలకు ఇతరమైన ఏ వ్యవహారాలలోనైనా భారత దేశపు చట్టాలు రాయబార కార్యాలయాలకు వర్తిస్తాయి అని ప్రభుత్వం తెలియజేసింది.

రాజకీయాశ్రయం ఇవ్వటం రాయబార కార్యాలయాలు, ప్రయోజనాలకు సంబంధం లేదని అని ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంతర్జాతీయ నిబంధనను ప్రతి రాయబార కార్యాలయం గౌరవించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

త్వరలో భద్రతా సంఘ సమావేశం

పశ్చిమాసియా పరిస్థితిపై చర్చకు: కైరో పత్రిక 'అల్ అహ్రామ్' కథనం

కైరో, జనవరి 2

పశ్చిమ ఆసియా పరిస్థితిపై తన ప్రతినిధి గున్నార్ జారింగ్ సమర్పించే నివేదికను పరిశీలించేందుకు ఉథాంట్ యీ వారంలోనే భద్రతామండలి సమావేశాన్ని ఏర్పరచవచ్చని కైరో పత్రిక అల్-అహ్రామ్ నేడు రాసింది.

వచ్చే కొద్దిరోజులలోనే జారింగ్ మరోసారి పశ్చిమ ఆసియా దేశాలను సందర్శించి, తదుపరి తన నివేదికను ఉథాంట్‌కు సమర్పించవచ్చు.

ఉథాంట్ జారింగ్ నివేదికను పరిశీలించేందుకు ఐ రా న సర్వసభ్య సమావేశాన్ని జరపక పోవచ్చు అని నివేదికను అన్ని సర్వరాజ్యాల వారికి అందజేయడంతోనే సరిపెట్టుకోవచ్చు అని ఆ పత్రిక అభిప్రాయ పడింది.

గినీ అధ్యక్షులుగా సెకుటూరే తిరిగి ఎన్నిక

డాకర్, జనవరి 2

గినియా అధ్యక్షులుగా అహ్మద్ సెకుటూరే తిరిగి ఎన్నికయ్యారని, గినియారేడియో నేడు ప్రకటించింది.

జాతీయ శాసనసభకు కూడా దేశ ప్రజలు 75 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు. వీరిలో 15 మంది మహిళలు.

అమెరికాచే పోరాట విరమణ ఉల్లంఘన

1 వ తేదీనకూడా హానోయ్‌పై దాడులు

హాంకాంగ్, జనవరి 2

నూతన సంవత్సర 'పోరాట విరమణ'ను ఉల్లంఘించి అమెరికా విమానాలు జనవరి 1 వ తేదీన ఉత్తర వియత్నాంలోని 6 రాష్ట్రాలమీదకుండు చేశాయని, హానోయ్ రేడియోగత రాత్రి ప్రకటించింది.

ఈ దాడుల సందర్భంగా లాంహా రాష్ట్రంమీద ఒక ఫైటర్ విమానాన్ని ఉత్తర వియత్నాం భటదళాలు కూల్చివేశాయి. క్వాంగ్‌నిన్హ్ రాష్ట్రంమీద మరో ఫైటర్ విమానం కూల్చబడింది.

దీనితో ఉత్తర వియత్నాంలో కూలిన అమెరికా విమానాలసంఖ్య 2,833 అయ్యింది.

దక్షిణ వియత్నాంలో అమలుజరగని పోరాట విరమణ

దక్షిణ వియత్నాంలో పోరాట విరమణ అమలులోకి వచ్చిన కొంచి నిముషాలలోనే వైగాన్ మూకలకు వియత్‌కాంగ్ దళాలకు దాహాదాహి సంఘర్షణలు ప్రారంభం కావటంతో యుద్ధానికి మూతన సంవత్సర ప్రారంభ సందర్భంలో యుద్ధవిరమణఅనేది అమలు జరగలేదు.

మెకాంగ్ డెల్టాలో జరిగిన పోరాటాల్లో 60 మంది గెరిల్లాలు 28 మంది వైగాన్ వైపు సుమారుగా చనిపోయారని ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

50 మంది వైమానికులకు బహుమానాలు

న్యూఢిల్లి, జనవరి 1

25 సంవత్సరాలు, అంతకు పైబడిన దీర్ఘకాలం సర్వీసు చేసిన 50 మంది ఉద్యోగులకు ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నేడు న్యూఢిల్లి, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ఏర్పాటయిన సభలలో గౌరవ బహుమతులను బహూకరించింది

ఢిల్లిలో 19 మంది ఉద్యోగులకు హెచ్. యం. టి. గడియారాలను ఐ. ఎ. ఎస్. చైర్మన్ శ్రీ బారక్‌రాం బహూకరిస్తూ ప్రయాణీకుల సేవకు ఉద్యోగులు తమ తరతరాలుగా అంకితం కావాలన్నారు.

భారత ప్రధానితో మిచిగాన్ గవర్నర్ భేటీ

న్యూఢిల్లి, జనవరి 2

మిచిగాన్ (అమెరికా) గవర్నర్ జార్జి రోమినీనిన్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని సుమారు 40 నిముషాలపాటు విస్తృత అంతర్జాతీయ సమస్యల గురించి భారత్ - అమెరికా సంబంధాల గురించి చర్చలు జరిపారు.

తమ సంభాషణలు చాలాతక్కువగా సాగాయని రోమ్నీ ఆ తరువాత పత్రికా వారికి చెప్పాడు.

శేషబాబు అన్లికన్ మాజీ అర్చిబిషప్ జోజు డిస్లాంక్ జనవరి 1 వ తేదీ రాత్రి మృతి చెందాడు.

సిమెంటు పై కంట్రోలుకువిముఖత

న్యూఢిల్లీ, జనవరి 1

సిమెంటు సంపిణీ ధరపై తిరిగి కంట్రోలును విధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్య అభివృద్ధి నిరోధకచర్య అని భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య నేడొక ప్రకటనలో తెలిపింది.

ఈ నిర్ణయం నేటి నుంచే అమలులోనికి వస్తుందన్న నిర్ణయంపై ఆ సమాఖ్య తన ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తంచేసింది.

సిమెంటు సంపిణీ సిమెంటుసంపిణీ సమస్యయ సంస్థ సక్రమంగా జరిపింది. ప్రభుత్వం కూడ అభినందించింది అని ప్రకటనలో పేర్కొన్నది.

ప్రభుత్వం తిరిగి తన నిర్ణయాన్ని పున పరిశీలిస్తుందనే ఆశాభావాన్ని సమాఖ్య వ్యక్తం చేసింది. (యు.ఎన్.ఐ.)

చట్టవ్యతిరేక కార్మికలాపాల నిరోధక బిల్లు

కొచ్చిన్, జనవరి 1

పార్లమెంటు ఆమోదించిన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక బిల్లును దేనికి యోగించి మార్క్సిస్టు పార్టీని విమర్శించడానికి, కేరళలో శ్రీ నంబూద్రిపాద్ మంత్రివర్గాన్ని కూల్చివేయడానికి కేంద్ర ప్రభుత్వం వెనుకాడదేనని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడిక్కడ అన్నారు.

కేరళలోని ప్రజానీకం అప్రమత్తతతో ఉన్నంతకాలం మంత్రివర్గాన్ని కూలదోయడం గాని తమపార్టీని నిషేధించడంగాని సాధ్యం గాదని ఆయన ప్రకటించాడు.

మార్క్సిస్టుపార్టీ కేరళ రాష్ట్ర సమావేశం సందర్భంగా ఆయన అరుణ పతాకాన్ని ఎగురవేస్తూ పైవిధంగా అన్నారు.

ప్రజల ప్రజాస్వామిక హక్కుల రక్షణకు, జనతంత్ర ప్రభుత్వ స్థాపనకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు గైకొని పోవడానికి తాము దృఢనిశ్చయంతో పోరాడతామని ఆయన తెలిపాడు.

ఈ పోరాటంలో ఎదురయ్యే అన్ని నిరోధకులను మార్క్సిస్టుపార్టీ ఎదుర్కొంటుందని, అన్ని త్యాగాలు చేస్తుందని ఆయన చెప్పాడు. 1952 నుండి 1987 వరకు మూడుగెలుపు అనేక ఓటములు పొందిన అనంతరం కేరళలో తిరిగి శ్రీ నంబూద్రిపాద్ నాయకత్వాన ఐక్యసంఘటన ప్రభుత్వం యేర్పడింది. అయితే గుత్తపెట్టుబడిదారుల నాయకత్వాన ఉన్న కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలదోయడానికి సిద్ధంగా వున్నది అని ఆయన తెలిపాడు.

పరుచూరు ఐ.ఎల్.టి.డి.కంపెనీ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు

పరుచూరు, జనవరి 1

గుంటూరుజిల్లా పరుచూరు ఐ.ఎల్.టి.డి కంపెనీ స్టాఫ్ అసోసియేషన్ వార్షిక సమావేశం గతనెల 27 న పరుచూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ తురుపు వెంకటేశ్వర్లు అధ్యక్షతను జరిగింది. మొదట కార్యదర్శి శ్రీ ఐ. వి. శేషగిరిరావు ది 28.12.87 న మేనేజమెంటుతో సెంట్రలు యూనియను, వారు చేసుకున్న అగ్రిమెంటును వివరించారు. దీని వలన నెలకు 10 మంది ఉద్యోగులు ప్రస్తుతం పొందుతున్న కడుపుకట్టుకన్న అదనంగా రు 12 లు పెరుగుతుంది నెలకు ఉద్యోగులకు చెల్లించుచున్న కడుపుతైముతో రు. 40 లు మూల వేతనములో కలుస్తుంది. పలితంగా ఉద్యోగులు పదవీ విరమణ సమయములో గ్రాట్యూటీ పెరుగుతుంది. ప్రస్తుతం ఉద్యోగులు పదవీ విరమణ వయస్సు 55 సంవత్సరములు. కాని యీ అగ్రిమెంటు వలన యింకా మూడు సంవత్సరములు అనగా 58 సంవత్సరముల వరకు పొడిగించబడినది. యింకా ఉద్యోగులకు యిచ్చుచున్న బేటా కూడా పెంచబడినది. యీ అగ్రిమెంటువలన సుమారు 1000 మంది ఉద్యోగులకు లాభం చేకూరినది. దీనిని ది 21.5.87 నుండి అమలు జరుపుతారు.

— ది 28.12.1987 న కేంద్ర సంఘం కంపెనీ మేనేజ్‌మెంటుతో చేసుకున్న అగ్రిమెంటును ఈ సమావేశంలో ఆమోదమును తెలియజేసినారు.

— కేంద్ర కార్యవర్గ సభ్యులుగా పరుచూరు బ్రాంచి నుండి శ్రీ ఇ. వి. శేషగిరిరావు ఎన్నికయ్యాడు.

— సూతన సంవత్సరమునకు అధ్యక్షులుగా శ్రీ తురుపు వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా శ్రీ ఐ. వి. శేషగిరిరావు, కమిటీ స

చౌకగా ట్రాన్సిస్టర్లు తయారయ్యే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 2

ట్రాన్సిస్టర్ రేడియోలో వాడే జర్మేనియం ట్రాన్సిస్టర్ల ధరలను నేటి నుండి 18 శాతం తగ్గించడానికి వషింగ్టన్‌లోని భారత ఎలక్ట్రానిక్స్ సంస్థ నిర్ణయించింది.

వీటి ధరల తగ్గింపువల్ల మంచిరకం ట్రాన్సిస్టర్లు 75 80 రూపాయల్లో కొనుగోలు దారులకు లభించవచ్చని అన్నారు.

భారత ఎలక్ట్రానిక్స్ సంస్థ 1963 సంవత్సరంలో ఒకకోటి 20 లక్షల జర్మేనియం ట్రాన్సిస్టర్లు ఉత్పత్తిచేయాలని తలపెట్టింది

వీటికంటె మెరుగునాణ్యమైన సిలికాన్ ట్రాన్సిస్టర్లను మాత్రం యీసంవత్సరం అక్టోబరు నుండి యీసంస్థ ఉత్పత్తి చేస్తుంది.

ప్రస్తుతం మనదేశంలో సంవత్సరానికి 16 లక్షల రేడియోలు తయారవుతున్నాయి. ఈ ఉత్పత్తిస్థాయి 1 పాలీనా 40 లక్షలకు పెంచే అవకాశం వుంది. వాటి ఉత్పత్తి ఏ స్థాయికి పెరిగితే మనదేశంలో ప్రతి 20మంది జనానికు ఒక రేడియో పెట్టు లభ్యమౌతుంది.

(యు. ఎన్. ఐ.)

మిశ్రమ ప్రభుత్వాల్లో ముఖ్యమంత్రి పదవి కాంగ్రెస్‌కే

కాంగ్రెస్ మహాసభకు శ్రీ రంగారెడ్డి తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జనవరి 1

ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ మిశ్రమ మంత్రి వర్గం ఏర్పాటు చేయదలచుకుంటే ఆ మిశ్రమాలలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన పక్షంగా వుంటే, ఒక మైనారిటీ పక్షపు నాయకునికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వరాదు.

పై విధంగా కాంగ్రెస్ విధానాన్ని విధ్వేసిస్తూ ఇక్కడ జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ సిదికల రంగారెడ్డి ఒక అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించనున్నారు.

కాంగ్రెస్ నుండి తప్పుకుని, కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎన్నికలలో నిలిచి గెల్చిన కానన సభ్యులను తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకోరాదని శ్రీ రంగారెడ్డి మరొక తీర్మానాన్నికూడా ప్రతిపాదించ నున్నారు. ఒకవేళ కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఎవరినైనా తీసుకోవలసివస్తే కేంద్ర పార్లమెంటరీబోర్డు అనుమతి ఉండాలి.

దేశ రాజకీయ పరిస్థితిని గురించి చర్చించే ఉప్పుడు తప్పుడు రహస్యంగా జరగాలని శ్రీ జి.వి కొండయ్య మరొక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

నీకిందాబాదులోని న్యాయస్థానాలను హైదరాబాదునుండి మార్చుతున్న ప్రభుత్వచర్యకు రామనగర్ వెల్‌ఫేర్ సెంటర్ ప్రధాన కార్యదర్శి విరసన వ్యక్తంచేశారు.

భారతదేశములో ఎక్కువగా ఆదరణ పొందిన డీప్‌కోడీసెల్ ఇంజిన్



సిరోజ్ (ఇండియా) లిమిటెడ్
పోస్టు బాక్స్ నెం. 652, బొంబాయి-1

PEARL/PUB SIRO-C 763

1. రిలయన్స్ ఇంజనీరింగ్ హౌస్
15.5.-18 అప్పర్‌గండ్. హైదరాబాద్-12

2. యస్ వి. ఆర్. సన్స్
స్టేషనరీ వీధి, విజయనగరం

ఆస్ట్రేలియా - భారత్ టీముల క్రికెట్ పెట్టు

529 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్: మొదటి ఇన్నింగ్స్‌లో

భారతజట్టుచే 2 వ ఇన్నింగ్స్‌లో 3 వికెట్‌లకు 190 పరుగులు

మెల్‌బోర్న్, జనవరి 2 యస్ ఆర్. కాదర్ అర్ధశతకం

ఆస్ట్రేలియా భారత టీముల మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ టెస్టుమ్యాచ్‌లో నేడు 1 వ రోజు ఆస్ట్రేలియాజట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 521 పరుగులుచేసి ఆలౌట్ అయ్యారు.

మధ్యాహ్నం విరామసమయానికి 7 వికెట్ల నష్టానికి 483 పరుగులు చేశారు.

స్కోరు: భారత జట్టు మొదటి ఇన్నింగ్స్ - 173

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ - 529

భారతజట్టు 2 వ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి నేడు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది భారత జట్టు ఇన్నింగ్స్ ఓటమి నుండి తప్పించుకోవాలంటే ఇంకా 356 పరుగులు అవసరం.

ఇంజనీర్ బాటింగ్	31
నర్సింగ్ ..	5
పెడ్కర్ ..	88
మూర్తి ..	41
ఎక్స్‌ట్రాస్ ..	2

జైదీప్, ప్రేమ్‌జిత్‌ల ఓటమి

కలకత్తా, జనవరి 2

తొలుత ఇండియా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు పురుషులబృందం ప్రముఖ భారత అటగాండ్రు జైదీప్ ముఖర్జీ, ప్రేమ్‌జిత్ లాల్‌లను రుమేనియా క్రీడాకారులు తిరియాక్. నస్తసేలు విన్న ఓడించి డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు

స్కోరు: 6.4, 7.5, 6.4

పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో జైదీప్ ముఖర్జీ తిరియాక్‌పై ఆడవలసి వుంది.

తిరియాక్ నస్తసేలు రోగిడ పెంచి ఛాంపియన్స్ పోటీలో ఎండుల్లన్ ఛాంపియన్స్‌నాథ్, హెచిట్, ప్రూహాన్ మిల్‌లను, డెన్‌కవోలో టీలో మాన్యూల్ సంతానా, లామాను, అరిస్టాలను ఓడించాడు. నిన్నటి ఆటలో ఏ వతి ఎలాగంటాను తమ ఆధిక్యతను చూపించుకున్నారు.

డబుల్స్ సింగిల్స్ పెమ్మిఫైనల్‌లో గౌరవ మిశ్రా 8.3 8.1 స్కోరుతో జాహెర్ ఆలీని, మణీత్ ముఖర్జీ 6.2, 6.4 స్కోరుతో ప్రదీప్ సింగ్‌ను ఓడించారు

డబుల్స్ పెమ్మిఫైనల్‌లో గౌరవ మిశ్రా, కశ్మీనవీందు 8.6, 6.0 స్కోరుతో చిరిదీప్ ముఖర్జీ ఎ. డి ఫిల్లిమాన్‌లను, ప్రదీప్‌సింగ్, జహెర్ ఆలీలు 6.3, 10.8 6.1 స్కోరుతో ఎబీజ్ ముఖర్జీ, ఎ. సి. ఖానలను ఓడించారు.

నేషనల్ వాలీబాల్

కలకత్తాలో జరుగుతున్న 16వ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఎంకాబ్ పురుషుల, స్త్రీల ఛాంపియన్ షిప్‌లను దక్కించుకున్నది

పురుషుల పోటీలో సర్వీసెస్‌జట్టు, పంజాబ్‌జట్టు వరుసగా మూడు సెట్‌లలో 15.13, 15.10 15.9 స్కోరుతో ఓడించింది

అంతకుముందు స్త్రీల ఛాంపియన్‌షిప్ పంజాబ్‌జట్టు వరుసగా మూడు సెట్‌లలో 15.13, 15.11, 3.15, 15.13 13.15 స్కోరుతో హైదరాబాద్ జట్టును ఓడించింది

పురుషుల ఛాంపియన్‌షిప్‌ను పంజాబ్ గెలుచుకోవడం యిది 6 వ సారి. యిందు 1954, 55, 56 62, 63 సంవత్సరాలలో గెల్చుకున్నది.

పంజాబ్ ఎజిన బరీందర్‌సింగ్, ఎస్.కె. సింగ్ విజయానికి ప్రముఖపాత్ర వహించారు.

నర్వీసెస్‌కు సుమేల్ క్రీడాకారుడు

నాసర్ పోటీకు రాష్ట్రపతి బీము

హుబ్లీ, జనవరి 1

4 వ జూనియర్ నేషనల్ నాసర్ ఛాంపియన్ షిప్ పోటీలో ఆంధ్రజట్టు ఈ కింది నాలు పాల్గొంటారని ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ సమాఖ్య కార్యదర్శి జి. యుద్ధిన్ ప్రకటించారు

మహమ్మద్ సుల్తాన్, ఆర్. వెంకటగోపాల్ మహమ్మద్ అబ్దుల్ ఏసీమ్ భాషా సిద్దిక్, హబీబుల్ హబీబ్‌ఖాన్ షీద్ యం, పెనా హుసేన్ బైగ్, షాహమ్మద్ ఆజాం, బషీర్ ఖాదిరీ, అహమ్మద్ షేక్ బషీర్, షేక్ అహ్మద్, ఎస్.హెచ్. రాంప్రసాద్ సింగ్ మహ్మద్ అక్బర్, సయ్యద్ హుసేన్ (వైస్ కెప్టెన్) అన్నారు. కె. రామ్‌మోహన్, మహ్మద్ ఇషాక్ అజాం కె వెంకటరత్నం (కెప్టెన్) సయ్యద్ సహనీ ఎసీమ్ ఎన్నికయ్యారు.

టీము మేనేజరు అహ్మద్‌ఖాన్ సయ్యద్ కరీముద్దిన్ కోచ్‌గా వుంటారు

గత సంవత్సరం బెంగుళూరులో జరిగిన పోటీలో మైసూరు జట్టు ఓడించి ఆంధ్ర జట్టు టైటిల్‌ను గెలుచుకున్నది వీరి తొలి పోటీ మైసూర్‌లో జనవరి 7 న కాలికట్‌లో జరుగుతుంది

పశ్చిమగోదావరి జిల్లా క్రికెట్ పోటీ

ఏలూరు, జనవరి 2

డిసెంబరు 24 25 తేదీలలో పశ్చిమ గోదావరిజిల్లా స్పోర్ట్స్‌కౌన్సిల్ నిర్వహించిన క్రికెట్ పోటీలో ఈ కింది టీములు గెలుపొందాయి

ఏ ఆర్ ఆర్ కళాశాల 6 వికెట్‌లతో రాయల్ క్రికెటర్స్‌ను ఓడించింది

రాయల్ క్రికెటర్స్ 111 (పి. రామారావు 31, శేఖర్ 25 నుజు 5.31, రవి 2.24) సి. ఆర్. ఆర్. కాలేజి 113.4 వికెట్‌లు (వేణు 48, ఉదయి 2.47)

భీమవరం XI పంతులమూడి XI ను 9 వికెట్‌లతో ఓడించింది

శ్రీ రామా కరెట్స్‌కెట్ 138 పరుగులు 3 వికెట్‌లతో సి ఆర్. ఆర్. కళాశాలపై గెలుపు సాధించింది.

నరసాపూర్ క్రికెట్‌క్లబ్ 35 పరుగులతో కె. వి. వి. ఆర్. 11 నరసాపూర్‌ను ఓడించింది.

కొత్తగూడెంలో పటిల్ పోటీలు

కొత్తగూడెం, జనవరి 2

కొత్తగూడెం కాలరీస్ అథ్లెటిక్ అసోసియేషన్ జనవరి 24 నుండి 26 వరకు పటిల్‌బాడ్మింటన్ పోటీలను నిర్వహించనున్నారు.

పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మహిళల సింగిల్స్, డబుల్స్, బెటర్స్ సింగిల్స్ డబుల్స్‌లో పోటీలు జరుగుతాయి.

జనవరి 8వ తేదీలోపు ప్రవేశ దరఖాస్తులు పంపాలి

గారపాటి స్మారక టెన్నిస్; ఏలూరులో

ఏలూరు, జనవరి 1

గారపాటి వీరభద్రరావు ప్రథమ స్మారక టెన్నిస్ పోటీలలో రైల్వేస్‌కు చెందిన కె. గోపాలరావు గెలుపొందాడు.

పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో గోపాలరావు 6.4, 6.1, 7.5 స్కోరుతో కె సత్యనారాయణ (విజయవాడ) ను ఓడించాడు.

డబుల్స్ ఫైనల్ పోటీలో కూడా గోపాలరావు, డి. కె. భాస్కరరావు 6.4, 2.1, 6.4, 6.1 స్కోరుతో బీలా ప్రసాద్, సత్యనారాయణలను ఓడించారు.

బహుమతుల ప్రదానోత్సవానికి జిల్లాజడ్జి శ్రీ గుమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీమతి హార్నియ గుమూర్తి బహుమతులను ఎంచారు. శ్రీ బి యస్ వి. ప్రసాద్ (విజయవాడ)కు ప్రత్యేక బహుమతిని ఇచ్చారు.

రాజమండ్రిలో బాల్ బాడ్మింటన్

రాజమండ్రి, జనవరి 1

రాజమండ్రిలో జరుగనున్న బాల్ బాడ్మింటన్ పోటీలో పాల్గొనే మధ్యప్రదేశ్‌జట్టును మధ్య ప్రదేశ్ బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. వి. కె. రాజు

చిత్తూరులో హిందీ వ్యతిరేక ఉద్యమం

హిందీ పరీక్షలకు విద్యార్థుల గైరుహాజరు

హైదరాబాదు, జనవరి 1

హిందీని బలవంతంగా 'రుద్రటానికి' నిరసనగా గత శనివారంనాడు చిత్తూరు జిల్లాలో హైస్కూలు విద్యార్థులు హిందీ పరీక్షలకు హాజరు కాలేదని నేడిక్కడ అధికారులు ప్రకటించారు.

విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ 'పేసుకుంటే' రైల్వే స్టేషను వద్ద 'చెన్నై-బొంబాయి' ఎక్స్‌ప్రెస్‌ను మరో రెండు గూడ్సుబళ్ళను నిలుపుచేశారు. పిల్లలు మీద హిందీ వ్యతిరేక నినాదాలు వ్రాసినపట్ల వారు బాటు పోనిచ్చారు

చిత్తూరులోని బొమ్మనపల్లి పంచాయితీ సమితి కార్యాలయంమీద విద్యార్థులు దాడి చేశారు. ఒక విద్యార్థిని సమితి ఉద్యోగిని కొట్టినందుకు విరసనగా వారు తర్వాత జరిపారు తరువాత వారు ఊరేగింపులను ఆపుచేసి హిందీ వ్యతిరేక నినాదాలు వారాన

తిరుపతి గోవిందపల్లి నుండి వచ్చిన వార్తల ప్రకారం విద్యార్థులు తమ హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని పరిమింపచేశారు.

ఢిల్లీ పత్రికా విలేకరులపై పోలీసు ఫిర్యాదు

న్యాయవిచారణకు డిమాండ్

న్యూఢిల్లీ, జనవరి 1

సోవియట్ యువకుడు అజీత్ విన్న పాలు విమాన శిక్షణలో లండన్ ఇయిదు దేరినప్పుడు అక్కడకు వెళ్ళి ఎత్తివేసారని మీద పోలీ గారవమైన పోలీసులు జరిపిన కొన్నట్టుగా న్యాయ విచారణ జరిపించవలసినదిగా ఢిల్లీ విలేకరుల సంఘం నేడు డిమాండ్ చేసింది

తమ పిది నిర్వహణలో నున్న పాత్రికేయులు మీద పోలీసు దౌర్జన్యం కోవటాన్ని ఈ సంఘం అభ్యర్థిస్తు శ్రీ జె. కె. సింగ్ నేడిక్కడ ఒక సంఘం

కొంతమంది విలేకరులు సంఘటనపట్ల ఒక విలేకరికి సత్యం చెప్పకపోతే నెట్టివేస్తామని ఆయన తెలిపి జేశారు. ఒక పోలీ గార్డ్ కెమేరాను ఒక పోలీసు ఎగురు గొట్టాడు

ఇజ్రాయిల్ సేనాని యుద్ధోన్మాదం

మరో యుద్ధం లేకుండా పశ్చిమాసియా వివాదం పరిష్కారం కాదట!

జెరూసలెమ్, జనవరి 2

మరో యుద్ధం జరగకుండా ఇజ్రాయిల్ అరబ్ వివాదం పరిష్కారంకాదని ఇజ్రాయిల్ నూతన వర్తకసేనాని మేజర్ జనరల్ హాయిమ్ - బార్ - లెవ్ విన్న యిక్కడ అన్నారు.

తిరిగి యుద్ధంరాదనే నేననుకుంటున్నాను. ఒకవేళ అది సంభవించినా పొరబాటాలమీద దాడులు జరగకుండా ఉభయ పక్షాలు నిగ్రహం పాటించగలవనే విశ్వాసాన్ని వ్యక్తంచేశా

వివాదం అనివార్యమైతేగనుక కొనసాగితే యుద్ధతర్కాలు కొనసాగి అవ్యవస్థకు పరిస్థితులు దారితీసి సంభవించ వచ్చునని అన్నారు

ఇజ్రాయిల్ యూరుపాకు యుద్ధంలో దిగింది మూడువారాలు గెల్చింది ఈసారి గెల్చితీరుతుందో అన్నారు

ద. ఆఫ్రికాలో రెండు ప్రమాదం

14 గురు మర్మరణం

జోహాన్స్‌బర్గ్, జనవరి 2

జోహాన్స్‌బర్గ్ సమీపాన రెండు రైలు బండ్లు ఢీకొని 14 గురు అక్కడికక్కడ మృత్యువాత పడ్డారు. మరణించిన వారిలో 13 గురు నీగ్రోలు. ఒక రైలు నడుపుతున్న శ్వేతజాతి డ్రైవరు కూడా ప్రమాద స్థలంలో మరణించాడు

సన్నాహి శివార్లలో భీకర పోరాటం

జెనీవా, జనవరి 2

ఎమెన్ రాజధాని సన్నా శివార్లలో వారిరెండు వర్గాలకు, రిపబ్లికన్ బలగాలకు మధ్య భీకర పోరాటం జరుగుతున్నదని, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ నిన్న యిక్కడ ప్రకటించింది

ఈ పోరాటం పరిధిలోనే సాధారణపౌరులు అనేకమంది మృత్యువాత పడుతున్నారని తెలిపింది.

జాన్సన్ - పోప్‌పాల్ మధ్య వాగ్యుద్ధం?

అమెరికా పత్రిక 'న్యూస్ వీక్' కథనం

న్యూయార్క్, జనవరి 2

ఇటీవల అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు - పోప్‌పాల్‌కు వియత్నాం సమస్యపై వాటికన్‌సిటీలో జరిగిన సంభాషణలు సుహృద్భావ వాతావరణంలో జరగలేదు అధికార వర్గాలద్వారా తెలిసిందని అమెరికా పత్రిక "న్యూస్‌వీక్" వ్రాసింది

ఇటువంటి అధ్యక్షీయస్థాయిలో వాగ్యుద్ధం జరిగిందని కూడా వ్రాసింది

"కమ్యూనిజాన్ని నిరోధించేందుకు మేము దక్షిణ వియత్నాంకు అమెరికా సైనిక సహాయం చేయక తప్పదు జాన్సన్ ఖరాకండీగా చెప్పిన మాటలు పోప్‌పాల్‌కు బాధ కల్గించాయి వియత్నాం సమస్య పరిష్కారానికి ఏకోణ్ణ మార్గం కనుగొనాలని పోప్‌పాల్ డిమాండ్ చేశాడు" అని తెలిసింది

జాన్సన్ ఖండన

పోప్‌పాల్‌తో తాను ఉద్వేగ సుహృద్భావ వాతావరణంలో జరగలేకన్న వార్త పట్టి అబద్ధమని జాన్సన్ ఈ రోజు ప్రకటించాడు

వియత్నాం సమస్యపై అమెరికా-పోప్‌పాల్‌కు మధ్య వాగ్యుద్ధం జరిగిందన్న 'న్యూస్‌వీక్ కథనం' తనకు అర్థంలో వార్తాన్న తన సహాయకులు ఆశ్చర్యం కల్గించాడ అని అన్నారు

పోప్‌పాల్‌కు వాటికన్ శాంతి ప్రతిపత్తిని ఎంపే పతిపాదన గురించి తమ మధ్య చర్చ జరగలేదు జాన్సన్ అన్నారు.

అయితే అటువంటి పతిపత్తి రాన్ని పంపేయడం మార్గం సుగమంచేసే ఇతర విషయాల గురించి చర్చించామని. ఆ చర్చల ద్వారా పోప్‌పాల్ తన శాంతి యత్నాలను కొనసాగిస్తారని అన్నారు.

ఈ ఏడాది వియత్నాంలో శాంతి సాధన సాధ్యమని మీరు విశ్వసిస్తున్నారా? అన్న ప్రశ్నకు "శాంతి వైపు పురోగమించగలమని విశ్వాసం" నాకున్నది అన్నారు.

బిటన్ నుంచి అమెరికాకు అదనపు ఆయుధాలు

వాషింగ్టన్, జనవరి 2

అమెరికానుంచి యస్ 111 నమూనా ఫైటర్ విమానాలను బ్రిటన్ కొన్నందుకు బదులుగా, బ్రిటన్ నుంచి అదనంగా 10 కోట్ల డాలర్ల ఆయుధాలు కొనాలని, అమెరికా నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

బ్రిటన్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దృష్ట్యా అమెరికా నుంచి ఫైటర్ విమానాలు కొనుగోలును మానివేయవచ్చునని భయంతో అమెరికా ఈ రాయితీని యివ్వజూపినట్లు ఎత్తిచూపింది.

ఇటీవల బ్రిటన్ రక్షణశాఖ ప్రతినిధి వర్గం అమెరికా రక్షణశాఖ అధికారులను కలుసుకొని, ఫైటర్ విమానాల కొనుగోలు ఒప్పందాన్ని సవరించవలసి వుంటుందని చెప్పారు.

లైబీరియా అధ్యక్ష పదవికి టబ్‌మన్ 6 వ దఫా ఎన్నిక

మన్రోవియా, జనవరి 2

లైబీరియా అధ్యక్షుడుగా 6 వ దఫా ఎన్నికయిన విలియమ్ వి. యస్. టబ్‌మన్ నిన్న తిరిగి ప్రమాణ స్వీకారంచేశారు.

గత 24 సంవత్సరాలుగా టబ్‌మన్ ఇదే పదవిలో వున్నారు.

విదేశ పెట్టుబడులను తన ప్రధాన కృత్యం అభివృద్ధిస్తుందని, విదేశీ సాంకేతిక సహకారంతో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తుందని పదవీ స్వీకార సందర్భంలో ఆయన అన్నారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి 60 దేశాల ప్రతినిధులు హాజరు అయ్యారు.

టబ్‌మన్ వయస్సు 78 సంవత్సరాలు 1943 లో మొదటి సారి ఆయన లైబీరియా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు 1951, 55, 59 63 లో తిరిగి ఆయనకి అయనఎన్నిక పునః వచ్చాడు.

పాక్ ప్రజలకు అయూబ్ హెచ్చరిక

విచ్ఛిన్నకరకార్యకలాపాలకు మోసపోవద్దని

న్యూఢిల్లీ, జనవరి 1

తూర్పు, పశ్చిమ పాకిస్థాన్ మధ్య విభేదాలను సృష్టించడానికి విచ్ఛిన్నకర శక్తులు పాల్గొన్న కార్యకలాపాలకు మోసపోవద్దని పాకిస్థాన్ ప్రజలను పాకిస్థాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు హెచ్చరించారు.

ఆయన తన రేడియో ప్రసంగంలో పైవిధంగా తెలిపారు

ఇరుగు పొరుగు దేశాలనుంచి విచ్ఛిన్న శక్తులు చేస్తున్న కార్యకలాపాల నుంచి గుణపాఠం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాక్ ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలను పలువురు అభినందిస్తున్నారని ఆయన అన్నారు.

(యు ఎన్. ఐ.)

పి. యస్. పి అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

వరిడ్‌నగర్ (కాన్పూరు), జనవరి 1

ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులుగా శ్రీ ఎస్. జి గోరే తిరిగి నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ ప్రేమ్‌నాథ్ తిరిగి ఎన్నికయ్యారు.

23 మంది సభ్యుల జాతీయ కార్యవర్గానికి 40 మంది నామినేషన్లు దాఖలయినాయి

రామ్ సేవక్ యాదవ్ తిరిగి ఎన్నిక

ఎస్. ఎస్ పి. ప్రధాన కార్యదర్శిగా

లోహియానగర్ (గయ), జనవరి 1

సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శిగా పార్లమెంటు సభ్యుడు రామ్‌సేవక్ యాదవ్ తిరిగి ఎన్నికయ్యారు శ్రీ మహరాజ్ సింగ్ భారతి (మహాసాష్ట్ర) పై 222 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు.

శ్రీ యాదవ్ 774 ఓట్లు భారతికి 552 ఓట్లు పోలయినాయి.

23 గురు సభ్యుల జాతీయ కార్యవర్గానికి 165 మంది పోటీ చేశారు. ఒకటిన్నర పంపు అర్ధరాత్రి అనంతరం కూడా కొనసాగుతున్నది

వారణాసిలో టిబెట్ విదా సంస్థ దలైలామా చే ప్రారంభోత్సవం

వారణాసి, జనవరి 1

టిబెట్ సంస్కృతి, బౌద్ధమతాన్ని కాపాడే ఉద్దేశంతో నెలకొల్పబడిన టిబెట్ సంస్థను దలైలామా నేడు ప్రారంభోత్సవం చేశారు.

వారణాసి సంస్కృత విశ్వవిద్యాలయానికి ఈ సంస్థను అనుసంధానం చేశారు. బౌద్ధమతం టిబెట్ అంశాలపై పరిశోధనలు జరిపేందుకు పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను నెలకొల్పుతున్నారు. ఈ సంస్థలో టిబెట్ కాందిశీకులకు ఉచిత వసతి అవకాశం చేకూర్చారు.

(యు ఎన్. ఐ.)

భారతీ హిందీ విద్యాలయ వార్షిక మహాసభ

రాజమండ్రి, జనవరి 1

రాజమండ్రి భారతీ హిందీ విద్యాలయ 15 వ వార్షికోత్సవం ఈ నెల 24 వ తేదీన శ్రీ వీరేశలింగం హైస్కూల్ రాజ్యలక్ష్మీ కళా మందిరంలో మ్యూనిసిపల్ సెక్రటరీ శ్రీ తోటమూల రంగారావు అధ్యక్షతన జరిగింది.

విద్యాలయ వార్షిక మహాసభను శ్రీ సుహృత్ ప్రారంభించారు.

నవ్ జూనియర్స్, జూనియర్స్ పాఠశాల పోటీలు నిర్వహించిన అనంతరం శ్రీ మారిశెట్టి రాజేశ్వరరావు, శ్రీ ఎం. వి. వి ఎస్. ఆర్. శర్మ, శ్రీ పోకల దసంజయరావు, శ్రీ కోగంటి విశ్వేశ్వరరావు పర్యవేక్షణలో విద్యాలయం కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి సుబ్బలక్ష్మి విద్యార్థి విద్యార్థినులు దేశభక్తి మూలంలో పనగల నృత్యాలను ప్రదర్శించారు.

విద్యాలయం కార్యదర్శి శ్రీ లాలుగారి అప్పారావు విద్యాలయం కార్యక్రమాలపై వివేదిక సమర్పించారు

ప్రాథమికనుంచి ప్రవీణ వరకు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు శ్రీ పోతుల వీరభద్రరావు ప్రదానం గావించారు.

సీనియర్స్ పాటలపోటీలు నిర్వహించబడ్డాయి

ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడిన హిందీ, తెలుగు పాటలపోటీలకు న్యాయనిర్ణేతలుగా శ్రీమతి కానుమర్తి, శ్రీ ప్రాణశిరంగం శ్రీ సుహృత్ వ్యవహరించారు.

విద్యాలయం విద్యార్థులకు నిర్దేశించిన "పుస్తకాలు పూర్వమా" గురుకులాలు స్వరూపస్వభావాలపోటీలో పాల్గొన్నవారికి ఎ. నాగమణి. ఏ. వసంతకుమారికి బహుమతి యివ్వబడింది.

పాటల పోటీలలోని వివిధ విభాగాలకు శ్రీ కొత్త రాంబాబు బహుమతి ప్రదానం చేశారు.

శ్రీమతి టి. మీనాక్షి వందన సమర్పణతోను, శ్రీ వి. మజీద్ బృందం "జనగణమన"తోను సభా కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

(వి. వి.)

పశ్చిమ జర్మనీలో నేరాల పెరుగుదల: పోలీస్ సంఘం ఆందోళన

ఫ్రాంక్‌ఫోర్ట్, డిసెంబరు 31

నేరస్తుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నందున కీలక దళాలను అప్పచేయడంలో సమర్థతున్నామని పశ్చిమ జర్మనీ పోలీసుల ఫెడ్ యూనియన్ నిషేధిక పేర్కొంది.

గత సంవత్సరం ఇరవైవేలకు నేరాలు పశ్చిమ జర్మనీలో జరిగాయి. కేవలం 15 వేల మంది పోలీసులు సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టడం అసాధ్యమని పై నివేదిక స్పష్టపరచింది. సుమారు లక్ష మంది నేరస్తులు పోలీసులకు గస్తీ తప్పి కార్యకలాపాలు సాగిస్తున్నారని వివరించుచూ "డాక్ బుక్"ను పోలీసు యూనియన్ ప్రకటించింది.

ఐతే యిందుకు కారణాలను మాత్రం పోలీసుల నివేదిక తెలుపలేదు. అభ్యుదయ ఉద్యమాలను, కమ్యూనిస్టులను అణచడానికి పశ్చిమ జర్మన్ ప్రభుత్వం విపరీతంగా డబ్బు ఖర్చుపెడుతున్నది పోలీసులను హెచ్చుగా అందుకై వినియోగించుకున్నందున క్రిమినల్ నేరస్థులకు పూర్తి స్వేచ్ఛ లభించి వుండవచ్చు.

పశ్చిమ బెర్లిన్ నగరాన్నుంచి ఏటా ఇరవై వేలమంది పౌరులు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని మేయరు క్లాస్ షుట్జ అమెరికన్ పత్రికలలో తన ఆవేదన వెల్లడించారు. పశ్చిమ బెర్లిన్ నగర వ్యాపారం, నమూనాల వృద్ధి 7 శాతం పడిపోయాయనీ, దుస్థితిలోపున్న నగరంలా (పశ్చిమబెర్లిన్) తయారైందని గోల పెట్టారు.

తెనాలిలో రిక్షా యజమానుల అక్రమ లాకౌట్

1200 మందికి నిరుద్యోగం

తెనాలి, జనవరి 1

గతంలో పనిచేసిన ఒప్పందాన్ని రిక్షా యజమానులు ఉల్లంఘించడంతో తెనాలిలో నేటినుండి 1200 మంది రిక్షాకార్మికులు తీవ్రతరంగా వాపోయింది.

తెనాలిలో రిక్షా యజమానులకు డ్రయివర్స్ యూనియన్‌కు మధ్య గతంలో ఆర్.ఎ.వో. సమక్షంలో పూటకు ఐదిన్నర రూపాయి 10 పైసలు చెల్లించాలని ఒప్పందం కుదిరింది.

కాని నేటి నుండి పూటకు రూపాయి పావలా యివ్వాలని యజమానులు మొండికేసి లాకౌట్ ప్రకటించారు. పరిణామంగా యీ రోజు పట్టణంలో రిక్షాలు లేవు. రాకపోకలకు అంతరాయం కలిగినందువల్ల ప్రజలు యిబ్బందులు పాలవుతున్నారు.

విశ్వవిద్యాలయం ఆవరణలోకి పోలీసు ప్రవేశం కూడదు

శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రకటన

అల్లాహాబాద్, జనవరి 1

విశ్వవిద్యాలయ అధికారుల అనుమతి లేకుండా పోలీసులు విశ్వవిద్యాలయ ఆవరణలోకి ప్రవేశించరాదని అల్లాహాబాదు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. కె నెహ్రూ నేడిక్కడ ప్రకటన చేశారు.

నేటి ఉదయం సాధారణ దుస్తులలోనున్న పోలీసులు విశ్వవిద్యాలయ ఆవరణలోకి ప్రవేశించి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీష్‌చంద్ర దీక్షిత్‌ను అరెస్టు చేశారని తెలియవచ్చింది. తరువాతనుంచి ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేశారు.

విశ్వవిద్యాలయ ఆవరణలోకి తొలుత అరెస్టులు జరిపిన పరిణామాన్ని సమాజవాది యువజనసభ అల్లాహాబాద్‌గా కార్యదర్శి శ్రీ విజయసుమార్ ఖన్నా ఖండించారు.

శ్రీ దీక్షిత్‌ను విశ్వవిద్యాలయ ఆవరణలో అరెస్టు చేయలేకపోతే జిల్లా సమాచార అధికారి కతరం. (యు. ఎన్. ఐ.)

గుండె మార్పిడిపై గ్రంథరచన

ప్రొఫెసర్ బెర్నార్డ్ యోచన

కేప్‌టౌన్, (దక్షిణాఫ్రికా) జనవరి 2

వైద్యశాస్త్రంలోని మెలకువలతో సమర్థయింపలేని సామాన్య పౌరులకు సహోదరకంగా వుండే రీతిలో తాను ఒక గ్రంథం వ్రాయ తలపెట్టారని. ప్రొఫెసర్ బెర్నార్డ్ విన్న యిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ప్రపంచంలో మొదటిసారిగా జరుగుతున్న మైన గుండె మార్పిడి శస్త్రం చేసినది యీయనే. యు. ఎన్. ఐ.

నేడు ప్రకటించారు.

అజ్జుతో ఏ